ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
సోమవారం 09, మార్చి 2026 16 పేజీలు


16వ పేజీలో...

## మహిళల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలి

గర్భాశయ క్యాన్సర్ నిర్మూలనకు హెచ్‌పివి టీకా ఒక వరం

బాలికల ఆరోగ్య సంరక్షణతోనే సమాజం సురక్షితం

అవగాహనతోనే ప్రాణాంతక వ్యాధులను జయించవచ్చు



# ఎమ్మెల్యే గారూ.. రైతుల పట్టాల హామీ ఎందాకొచ్చింది?

అశ్వారావుపేట

రైతు పట్టాల హామీ ఎందాకొచ్చింది ?

250 ఎకరాల విముక్తికి రెవెన్యూ మంత్రే మాటిచ్చారు

నెలలు గడుస్తున్నాయి

ఆలస్యానికి గల అవరోధాలేమిటో చెప్పాలి

కలెక్టరే దగ్గరుండి ఆనాడు సర్వే పరిశీలించారు

నెల రోజుల్లో పాస్‌పుస్తకాలిస్తామన్నారు

మళ్ళీ అలికిడిలేదెందుకని

ఇంతకీ ఆ భూమి ఫారెస్ట్‌దా లేక రెవెన్యూదా

గుట్టువిప్పి భ్రమలు తొలగించాలని పేదల డిమాండ్

అశ్వారావుపేట/ప్రభాతవార్త

అశ్వారావుపేట పట్టణంలో దశాబ్దాల కాలంగా సంక్షోభంలో పడి నలుగుతున్న నిరుపేదల పట్టాదారు పాస్‌పుస్తకాల జారీ అంశం ఈరోజుకీ అపరిష్కృతంగానే ఉన్నది. స్థానిక రెవెన్యూ సర్వే నెంబర్ : 911 లో 260 ఎకరాల భూమిని దశాబ్దాల కాలంగా 76 నిరుపేద కుటుంబాలు సాగుచేసుకుంటూ బతుకుతున్నాయి. వీళ్ళకి ఇంతకుమునుపు ఏ ప్రభుత్వాలూ పట్టాదారు పాస్‌పుస్తకాలు జారీ చేయలేదు. తామంతా పేరుకి భూమిమీద ఉన్నామే కానీ.,ఏవిధమైన రెవెన్యూ రికార్డు లేకపోవడంతో రుణాలూ పొందే అవకాశం లేకుండా పోతున్నదని దీంతోపాటు రైతుభరోసా వంటి ప్రభుత్వ పథకాలకు కనీసం నోచుకోలేదని నిత్యం మథన పడుతుంటే వారు. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రాకముందు 2017 సంవత్సరంలో అప్పటి తహశీల్దార్ ఒకరు ఈ 260 ఎకరాలను ప్రొహిబిటెడ్ జాబితాలో పెట్టి పారేశారు. దీంతో సమస్య మరింత జఠిలమైపోయింది. ఇంతకీ ఇందులో లిటిగేషన్ ఏమంటే

2వ పేజీలో..


16 లో..

## నవమికి ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు

ఈసారి ప్రత్యేకంగా పాలిహౌజ్ లు ఏర్పాటు

భక్తులు బస చేసే ప్రాంతం నుంచి కళ్యాణ మండపం వరకు రవాణా సౌకర్యం

దాదాపు పూర్తయిన దేవస్థానంలోని కళ్యాణ పనులు

భద్రాచలం ప్రభాతవార్త

ఈ నెల 27,28 తేదీలలో భద్రాచలంలో జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం మహోత్సవం మరియు పట్టాభిషేకం వేడుకను తిలకించడానికి వివిధ రాష్ట్రాల నుంచే కాక వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని భద్రాచలం వచ్చే భక్తుల కోసం చలువ పందిళ్లు, త్రాగునీరుతో పాటు భక్తులకు ఎటువంటి


16 లో..

## ఆసుపత్రి పారిశుద్ధ్యంలో స్పష్టమైన మార్పు కనపడాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం వైద్య విభాగం, మార్చి8(ప్రభాతవార్త)

వారం రోజుల వ్యవధిలో ఆసుపత్రి పారిశుద్ధంలో స్పష్టమైన మార్పు తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఆదివారం ఖమ్మం జనరల్ ఆసుపత్రి లోని పారిశుద్ధ్య నిర్వహణను 99

# ఎంఎల్ఏ గారూ..

మొదటి పేజీ తరువాయి..

"అటవీ రెవెన్యూ శాఖల మధ్య అంతర్యుద్ధం". భూమి తమదంటే తమదంటూ ఇద్దరూ ఘర్షణ పడటం మొదలైంది. అన్నీ తిన్నగా ఉంటేనే రెవెన్యూ నేరుగా ముఖం చూసే పరిస్థితి ఉండదు. ఇక ఇంతటి మెలికలుంటే ఎవరైనా పట్టించుకుంటారా. ఇదే జరిగింది. గడచిన బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలంతా కాళ్లరిగేలా తిరిగి తిరిగి వేసారి పోయారు. వివాదాస్పద భూమి ఇంతకీ అటవీశాఖదా లేక., రెవెన్యూ దా అనే సందిగ్ధం అలానే ఉండిపోయింది. ఇంతలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి., రెవెన్యూ మంత్రే మనవాడైనందున బాధిత పేద కుటుంబాల్లో మళ్ళీ ఆశలు చివురించాయి.

**రెవెన్యూ మంత్రి హామీ నెరవేరేదెప్పుడు ?**

కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కాకా., ఎంఎల్ఏ జారె ఆదినారాయణని బాధితులంతా కలిసి తమగోడు చెప్పుకున్నారు. దశాబ్దాల కాలంగా పట్టాలు లేక అగచాట్లు పడుతున్నామని భోరుమన్నారు. దీంతో ఆయన ఇందులోని అసలు సమస్య ఏమిటో తెలుసుకునే ప్రయత్నం చేస్తే., అదే సమస్య., అటవీ రెవెన్యూల మధ్య అంతర్యుద్ధం. ఇలా కాదని ఎంఎల్ఏ ఏం చేశారంటే ఓరోజున ఏదో మరో పనిమీద రెవెన్యూ మంత్రి శ్రీనివాసరెడ్డి అశ్వారావుపేట టూర్‌లో ఉండగా., బాధిత రైతులందరితోనూ మంత్రితో ముఖాముఖీ ఏర్పాటు చేశారు. ఈ పర్యవసానం తాత్కాలిక స్వాంతన కలిగించిన మాట యదార్ధం. రెవెన్యూ మంత్రి అంతటివారే కల్పించుకున్నారంటే ఇక తమ పని పూర్తయిందనే అంతా భావించారు. ఆమేరకు కలెక్టర్ స్థాయిలో నానా హడావిడి మొదలైంది. ఇంకేముంది ఒక్కపూట సర్వే చేశామంటేనా ఆకాశం బద్దలైపోతుందన్న రేంజిలో రెవెన్యూ హంగామా చేసింది. ఇదంతా చూసి పేదలు మురిసిపోయారు. ఇది జరిగి దగ్గర దగ్గర ఏడాది. పేదలకు మిగిలింది రెవెన్యూవారి హడావిడి తప్ప ఈరోజు దాకా ఫలితాలు కనపడలేదు. అసలేం జరిగిందో చెప్పడంలేదు. వివాదాస్పద భూభాగం నిజంగా రెవెన్యూవారిదేనా.. లేక ఫారెస్ట్‌దా ? అనే సంశయాలు వీడలేదు. నెలలు గడిచిపోతున్నాయి తప్ప ఎంఎల్ఏ ఇచ్చిన హామీ మాత్రం కార్యరూపం దాల్చే పరిస్థితి లేదు. బాధిత రైతులు కార్యాలయాల చుట్టూ ఈరోజుకీ తిరుగుతూనే ఉన్నారు. అసలింతకీ పని అవుతుందా కాదా అనే విషయాన్నీ తేల్చి చెప్పకపోవడం పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి చెలరేగుతున్నది. అయితే అవుతుందనో కాకపోతే మావల్లకాదనో చెప్పేస్తే మేము నీళ్ళు వదలుకుంటాం కదా అంటూ కొందరు పెదవి విరుస్తున్నారు. ఇది పట్టణంలో అతిపెద్ద సమస్య. ఎంఎల్ఏ నిబద్ధత గల వ్యక్తిత్వమున్నవారయినందున ఈ సమస్యకు తప్పక పరిష్కారం దొరుకుందని ఆశపడ్డవారంతా ఈరోజున మరో ఆలోచనలవైపు మళ్ళుతున్నారు. ఏదో అనుకున్నాం గానీ వీళ్ళవల్లా కాదు అనుకునే దశకు తీసుకువెళ్ళకుండా కాంగ్రెస్ స్థానిక నాయకత్వం కోల్డ్‌స్టోరేజ్‌లో పెట్టబడిన 911 సర్వే నెంబర్ సమస్యను బయటకు తీసి పరిష్కరించేందుకు ప్రయత్నించాల్సిన అవసరం ఉన్నది. బిఆర్ఎస్ వాళ్ళ వల్ల కాలేదనే కదా వీళ్ళంతా మిమ్మల్ని ఆశ్రయించింది. మరి మీరూ చేయలేకపోతే ఈ ప్రభావం పార్టీమీద చాలా ఉంటుందనే విషయాన్ని నాయకులు మరచిపోరాదు.

## ములుగు పోలీస్ స్టేషన్లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు పోలీస్ స్టేషన్లో ఆదివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ములుగు డీఎస్పీ ఈ. కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మహిళా పోలీస్ కానిస్టేబుళ్లు మరియు మహిళా పోలీస్ అధికారులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ములుగు సీఐ డి. సురేష్, ఎస్సైలు యు. ఉపేందర్ రావు, బి. చంద్రశేఖర్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళల సేవలను గుర్తిస్తూ పోలీస్ శాఖలో వారి పాత్ర ఎంతో ముఖ్యమని అధికారులు పేర్కొన్నారు

## మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు రావాలి

### : ఎఫ్ఆర్వో మాధురి శీతల్



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** మహిళలు ఆత్మస్థైర్యం పెంపొందించుకొని ప్రతి రంగంలో ముందడుగు వేయాలని ప‌స్రా ఎఫ్ఆర్వో మాధురి శీతల్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తాడువాయి మండల కేంద్రంలో జన విజ్ఞాన వేదిక ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాధురి శీతల్ మాట్లాడుతూ మహిళలు ధైర్యంగా ముందుకు రావాలని, డ్రైవింగ్, కరాటే, స్విమ్మింగ్ వంటి నైపుణ్యాలను నేర్చుకొని అన్ని రంగాల్లో ప్రతిభ చాటాలని సూచించారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు కొయ్యడ మల్లయ్య మాట్లాడుతూ మహిళలు లేకుండా సమాజం మనుగడ సాధ్యం కాదని, వారికి గౌరవం ఇవ్వాలని అన్నారు. 13 సంవత్సరాల వయస్సులోనే ధైర్యాన్ని చాటిన మలాలా ఉదాహరణను ప్రస్తావిస్తూ మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించాలని చెప్పారు. జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు ఎవరి మీద ఆధారపడకుండా స్వయం ప్రతిపత్తితో జీవించాలని, మానసిక ధైర్యంతో అన్ని రంగాల్లో ముందుకు సాగాలని సూచించారు. సమాజంలో ఉత్తమ సేవలు అందించిన మహిళలను గుర్తించి సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు మండలాల నుంచి వచ్చిన మహిళల్లో దాదాపు 40 మందికి పైగా సన్మానాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్వో మాధురి శీతల్, మహిళా సమతా కన్వీనర్ యమున, కోకన్వీనర్ ఇందిర, అనిత, ఏహెచ్ఎస్ హెచ్ఎం రేవతి, ఇంద్రనగర్ హెచ్ఎం రేణుక, మాజీ జెడ్పీటీసీ వలియాబి, జేవీవీ బాధ్యులు నరేందర్, జనగాం బాబురావు, మాజీ ఎంపీటీసీ జట్టి లక్ష్మి, వార్డ్ మెంబర్ నాజ్మా, సుమ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ జ్యోతి స్కూల్‌లో మహిళా దినోత్సవం వేడుకలు

**వెంకటాపురం ప్రభాతవార్త** మహిళా సాధికారిక లక్ష్యంగా మహిళలు



ముందుకు సాగాలని విశ్వ జ్యోతి పాఠశాల ప్రధానో పాధ్యాయులు రామకృష్ణ అన్నారు. మహిళా దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, తమ పాఠశాలలోని ఉపాధ్యాయులు దయా హృదయం కలిగి సమాజంలో సాటి మహిళలకు సహాయం చేయడం సంతోషంగా ఉందన్నారు. మహిళలకు గౌరవం, సమాన హక్కులు, ప్రోత్సాహం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన తెలిపారు. మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి కూడా ప్రధాన శక్తిగా నిలుస్తారని ఆయన పేర్కొన్నారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులలో వెల్లివిరిసిన సేవా భావంతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 50 మంది వితంతువులకు, వృద్ధ మహిళలకు చీరల పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది థామస్, రాధిక, దుర్గాపూర్ణిమ, మాధురి , సంయుక్త, కళ్యాణి, మనోజ్ఞ , లలిత, శరణ్య, శ్రావణి, మధుప్రియ, స్రవంతి ఉపాధ్యాయేతర సిబ్బంది వినోద్, సాయి, ముత్యావతి, రవి పేరెంట్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

## జాకారం అటవీ ప్రాంతంలో అగ్నిప్రమాదం...

### శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చిన అటవీ శాఖ సిబ్బంది..



**మల్లంపల్లి, ప్రభాతవార్త:** ములుగు ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని మల్లంపల్లి సమీప జాకారం సెక్షన్ అటవీ ప్రాంతంలో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. భారీగా మంటలు వ్యాపించడంతో అటవీ ప్రాంతంలో కొంతసేపు ఆందోళన నెలకొంది. స్థానికులు గమనించి వెంటనే అటవీ అధికారులకు సమాచారం అందించగా, ములుగు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ డోలి శంకర్ తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. వెంటనే మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టారు. అటవీ శాఖ సిబ్బంది దాదాపు రెండు గంటల పాటు శ్రమించి మంటలను పూర్తిగా ఆర్పివేయడంతో అటవీ ప్రాంతంలో మంటలు అదుపులోకి వచ్చాయి. పెద్ద ఎత్తున నష్టం జరగకుండా అధికారులు వేగంగా స్పందించడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. అటవీ ప్రాంతాల్లో అగ్నిప్రమాదాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ అధికారులు సూచించారు.

## పోలీసులకు చిక్కిన జూదగాళ్ళు.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,



ములుగు మండలంలోని దేవగిరిపట్నం గ్రామ శివారు ప్రాంతంలో జూదం (పేకాట) ఆడుతున్న వారిపై ములుగు పోలీసులు దాడులు నిర్వహించి ఏడుగురిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ. 23,600 నగదు మరియు 5 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా ములుగు ఎస్‌హెచ్‌ఓ, ఎస్సై యు. ఉపేందర్ రావు ఆధ్వర్యంలో ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో జూదం ఆడుతున్న 7 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద ఉన్న రూ. 23,600 నగదు మరియు 5 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో ఎస్సై యు. ఉపేందర్ రావు తో పాటు ములుగు రెండవ ఎస్సై బి. చంద్రశేఖర్, సివిల్, టీజీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్యాచరణ ప్రణాళిక కనుగుణంగా పనులు చేయాలి

## డ్రైనేజీలు రెండు రోజుల్లో పూర్తి చేయాలి

## ఎంపీడీవో శ్రీనివాసరావు

కారేపల్లి మార్చి 8ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కనుగుణంగా గ్రామపంచాయతీలలో పనులు పూర్తి చేయాలని ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని మాదారం సింగరేణి గ్రామపంచాయతీలో జరుగుతున్న పారిశుధ్య పనులను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశుధ్య పనుల నిర్వహణలో నిరక్ష ్యల్లి వహించవద్దని పెద్ద పంచాయతీలు అయితే పది రోజుల కాలంలో అదనపు కూలీలను ఏర్పాటు చేసుకొని పారిశుధ్య పనులు నిర్వహించాలని అన్నారు. మాదారం పంచాయతీలో రెండు రోజుల్లో



డ్రైనేజీలను పూర్తిగా పూడిక తీసి పరిశుభ్రం చేయాలని సూచించారు. గ్రామాల్లో వీధుల పరిశుభ్రతతో పాటు ప్రధాన కూడలిలో గ్రామం ముందు చివరి వీధులలో పూర్తిగా చెత్తాచెదారాలుతొలగించాలన్నారు.. ప్రతిరోజు గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా చెత్తాచెదారాన్ని తొలగించాలన్నారు. ఇళ్లలో నీరు రహదారులపై ప్రవహించకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జనసంచారం ఉండే వీధుల్లో వ్యవసాయ పరికరాలు రహదారులపై లేకుండా చూడాలని అదేవిధంగా పశువులను కట్టేస్తే సంబంధిత యజమానులపై నోటీసులు ఇవ్వాలని తెలిపారు. వరద నీరు పోయే కల్వర్టుల వద్ద పూడికలను తొలగించాలన్నారు.పంచాయతీలలో నూరు శాతం ఇంటి పన్నుల వసూలు చేయాలన్నారు. మొండి బకాయిలు ఉంటే జప్తులు చేయాలని సూచించారు గ్రామ సభలో ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాల్సి న అన్నారు. వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. . గ్రామాలు, తడిపొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త నిర్మూలన, ప్రభుత్వ భవనాల శుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో రోజువారి నిర్వహించే కార్యక్రమాల్లో నిరక్ష ్యల్లి వహించవద్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ సింగరేణి పంచాయతీ కార్యదర్శి గుగులోతు నెహ్రూ మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ ఉప సర్పంచ్ బానోతు మంగ ఉపసర్పంచ్ పదవ వార్డు సభ్యులు బానోత్ సౌందర్య గ్రామస్తులు నరేష్ కోటి లాలు పద్మ వెంకన్న పాల్గొన్నారు.

# శ్రీ కోదండ రామాలయం నూతన పున:నిర్మాణానికి దాతలు రూ.2 లక్షలు విరాళాలు.

ఏన్కూరు,మార్చి 08, ప్రభాత వార్త :

మండల కేంద్రమైన ఏన్కూరు లోని శ్రీ కోదండ రామాలయం నూతన పున:ని ర్మాణం కోసం..దాతలు ఏన్కూరు గ్రామానికి చెందిన శ్రీరాముల ప్రకాశం..క ళ్యాణి దంపతులు1లక్ష 116 రూపాయలు..అదేవిధంగా చెరుకూరి లక్ష్మీ ్మనా రాయణ..కావ్య దంపతులు1లక్ష 116 రూపాయలు..చొప్పున మొత్తం 2 లక్ష ల 332 రూ పాయలు ఇరువురు దంపతులు చేతుల మీదుగా శ్రీ కోదండ రా మాలయం కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది.దాతలు సొంత గ్రామ ములో పుట్టి పెరిగిన గడ్డపై శ్రీ కోదండ రామాలయం నూతన పున : నిర్మాణం జరగడంతో శ్రీ సీతా రామచంద్రస్వామి దేవుడి మీద ఉన్న భక్తి..ప్రేమతో తమ కు తోచిన విధంగా విరాళాలను అందజేయడం జరిగిందని ఇరువురు దంప తులు పేర్కొన్నారు.ముందుగా ఆలయ అర్చకులు మేడూరు రంగాచార్యులు ఇరువురి దంపతులకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ యొక్క కా ర్య క్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు,పాల్గొన్నారు.



# దత్తాత్రేయ నుండి భారతీయ నారి అవార్డు అందుకున్న నంబూరి

తల్లాడ, మార్చి 08, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ నారి శక్తి అవార్డును నంబూరి కనకదుర్గ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ నుండి అందుకున్నారు. ఉపాధ్యాయరాలిగా, వైరా జట్పిటిసిగా పనిచేసిన



సమయంలో కనకదుర్గ ఉపాధ్యాయ వృత్తిలో చేసిన సేవలకు గాను రాష్ట్రపతి నుండి అవార్డు అందుకున్నారు. గత 23 సంవత్సరాల నుండి వివిధ రంగాల్లో సేవలందించిన మహిళలను గుర్తించి అవార్డుల ఎంపిక చేయడంతో నంబూరి కనకదుర్గ హైద్రాబాద్‌లోని త్యాగరాయ గాన సభ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు అవార్డు రావడం పట్ల ఎమ్మెల్యేలు రామదాస్ నాయక్, డాక్టర్ రాగమయి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతఇ సత్యనారాయణ, పిఆర్‌టియు అధ్యక్ష కార్యదర్శులు కట్టా శేఖర్, మాజీ అధ్యక్షుడు యనమర్తి వెంకటేశ్వర్లుకు కనకదుర్గ అభినందనలు తెలిపారు.

# సర్పంచ్‌పై అసభ్యకరమైన పోస్ట్ పెట్టిన వ్యక్తిపై కేసు నమోదు

తల్లాడ, మార్చి 08, ప్రభాతవార్త

మహిళా దినోత్సవం నాడు మహిళా సర్పంచ్‌ను సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టిన వ్యక్తిపై తల్లాడ పోలీస్‌లు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సర్పంచ్‌ను సన్మానించుకోవడంతో దీన్ని ఉద్దేశించి గ్రామానికి చెందిన పులి మహేంద్రబాబు అసభ్యకరమైన పోస్టులు పెట్టాడని ఆరోపిస్తూ పోలీస్‌స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ ఆంగోతు శ్రీనివాసరావు సోషల్ మీడియా గ్రూప్‌లో పోస్ట్ చేశారు. ఈ కేసును ఎవరు విచారిస్తున్నారో, అతనిపై ఏ సెక్షన్లు వేశారో, కేసును ఎవరు విచారిస్తున్నారనే విషయాలను మాత్రం గాలికొదిలేశారు. ఏది ఏమైనా తల్లాడ పోలీస్‌లు కేసుల వివరాలను వెల్లడించే విషయంలో విమర్శలకు దారితీసే విధంగా ఉన్నాయనే చర్చ కూడా జరుగుతోంది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్‌లు కొమ్మినేని వెంకటేశ్వర్లు, యశోద పాల్గొన్నారు.

# కామేపల్లి లో సిపిఎం ఆధ్వర్యంలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం

## పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్

కామేపల్లి, మార్చి 8 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన కామేపల్లి లో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను ఆదివారం దహనం చేశారు.పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మోడీ పేదలపై ధరల భారము మోపుతున్నారని పేదలను ఆదుకోవా ల్సి న ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచి మరింత భారాన్ని మోపుతున్నారని విమర్శించారు.అదేవిధంగా నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతు న్నాయని వాపోయారు.కేజీ మంచి నూనె కొనాలన్న పేదవాళ్లు కనీసం 150 రూపా యలు ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు.ఇప్పటికి పంటలు సరిగా పండక కార్మికు లకు కనీస వేతనం లేకుండా వ్యవసాయ కార్మికులకు కనీసం నిత్యవసర కొనలేని పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు బాదావత్ శ్రీను,భాగం రామారావు,ఎస్.కె హుస్సే న్,ఈర్ల బాబు, రేగళ్ల నాగభూషణ్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.






# ఇన్సూరెన్స్ సొమ్ము కోసం హత్య...

## కట్టుకున్న భార్యే నలుగురితో కలిసి హత్యకు పన్నాగం...

## కారుతో ఢీకొట్టి రోడ్డు ప్రమాదంగా నమ్మించే ప్రయత్నం...

## ఐదుగురిని రిమాండ్ చేసిన పోలీసులు..

.ప్రభాత వార్త ఖమ్మం రూరల

ఇన్సూరెన్స్ సొమ్ము కోసం ఒక మహిళ కట్టుకున్న భర్తనే హత్య చేయించి,రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేసిన ఘటన ఖమ్మం రూరల్ మండలంలో చోటు చేసుకుంది.ఆదివారం రూరల్ సీఐ ముష్క రాజు తెలిపిన వివరాల ప్రకారం... ఖమ్మం నగరంలోని గాంధీనగర్ చెందిన చాగంటి రవి (55)పెయింటర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు.రవికి బావమరిది వరసయ్యే ఖమ్మంకు చెందిన దేశబోయిన శ్రీనివాస్ అతని స్నేహితులు జోగి రాజ్ కుమార్,జోగి వెంకటేష్,జోగి రాంబాబు,రవి భార్య



చాగంటి ప్రశాంతి కలిసి రవిని చంపాలని ప్లాన్ వేశారు.రవి పేరు మీద 66 లక్షల రూపాయల బీమా చేయించారు.ఆ బీమా సొమ్ము ఎర్టీగా కారును కాజేసేందుకు పై నిందితులు పథకం వేశారు.ఈ పథకంలో భాగంగానే ఈ నెల రెండవ తేదీన సుమారు రాత్రి 8:30 సమయంలో దేశబోయిన శ్రీనివాస్ అనే వ్యక్తి పథకం ప్రకారం తన ఆటోలో మందు తాగుదామని రవిని బయటికి తీసుకెళ్లి అందరూ కలిసి మద్యం తాగి రూరల్ మండలం ఎం.వెంకటాయపాలెం శివారులో రవిని దింపి ఖమ్మం వైపు వెళ్లిపోయారు.ఆ సమయంలో మద్యం మత్తులో ఉన్న మృతుడు చాగంటి రవి ఏమి తోచక యం.వెంకటాయపాలెం గ్రామం వైపు నడుచుకుంటూ వెళుతుండగా వెంకటేష్ కి చెందిన కారును నిందితుడు జోగి రాజ్ కుమార్ వేగంగా నడుపుతూ వెనక నుంచి ఢీ కొట్టి హత్య చేశాడు.హత్య జరిగిన అనంతరం నిందితులు కారును మండలంలోని తనగంపాడు గ్రామంలోని వెంకటేష్ మిత్రుడైన దంచనాల సురేష్ ఇంటి వద్ద యాక్సిడెంట్ అయిందని తర్వాత తీసుకెళ్తా అని కవర్తో కప్పి దాచారు.అనుమానస్పద రీతిలో చాగంటి రవి మృతదేహం లభించడంతో పోలీసులు విచారణ ప్రారంభించి,కేసును చాకచక్యంగా త్వరగా ఛేదించారు.నిందితులు ఉపయోగించిన ఆటో,కారు ,సెల్ ఫోన్ లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ సంఘటనకు సంబంధించిన నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.కేసును త్వరితగతిన ఛేదించిన సిబ్బందిని సీఐ ముష్క రాజు అభినందించారు.

# కల్లూరులో అక్రమ రేషన్ పట్టివేత

కల్లూరు, మార్చి 8, ప్రభాతవార్త

సమాచారం మేరకు కల్లూరులో ఆదివారం ఉదయం ఖమ్మం టు కాకినాడ వైపు వెళ్తున్న అక్రమ రేషన్ లారీ కల్లూరు పోలీసులు, ఈటీఎఫ్ టీం వన్ హైదరాబాద్ స్క్వాడ్, సివిల్ సప్లై ఖమ్మం అధికారులు లారీని సీజ్ చేసి బియ్యంను వైరాగ్రం ఎల్ హెచ్ పి కేంద్రానికి తరలించినట్లు సివిల్ సప్లై డిటి నరేష్, నాగలక్ష్మి ్మ తెలిపారు. వీటి విలువ సుమారు ఆరు లక్షల రూపాయల వరకు ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు అక్రమ రవాణా ను సమాచారాన్ని అందించాలని అట్టి సమాచారాన్ని అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఎస్సై హరిత తెలిపారు. కల్లూరు మండలంలోని అక్రమ రేషన్ తదితర అక్రమ రవాణాలపై నిఘావుంచి అడ్డుకుంటూ ఉండటంతో ప్రజలు కల్లూరు ఎస్సై హరితను అభినందిస్తున్నారు.






# పోలీస్ స్టేషన్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**- మహిళా పోలీసు ఉద్యోగులను సన్మానించిన సిఐ నాగరాజు**

**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం భద్రాచలం పట్టణ పోలీస్ స్టేషన్ లో మహిళా దినోత్సవ వేడుకలు సీఐ ఎం.నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పట్టణ ఎస్ఐ స్వప్న, మహిళా పోలీస్ సిబ్బందిని మర్యాదపూర్వకంగా శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ నాగరాజు మాట్లాడుతూ... నేటి పోటీ ప్రపంచంలో పురుషులతో సమానంగా మహిళలు పయనం అవుతున్నారని, ముఖ్యంగా పోలీసు విధుల్లో అవిరళ శ్రమిస్తూ శాంతి భద్రతల పరిరక్షణలో తమదైన పాత్రను పోషిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ తిరుపతి, పట్టణ ఎస్సైలు సతీష్, రామకృష్ణ, శ్యాం ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## మహిళ ఉపాది దెబ్బ తీసే విబిజి రామ్జీ పథకాన్ని ఉపసంహరించాలి: కెచ్చెల కల్పన

**భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :** పోరాడి సాధించుకొన్న హక్కులను కాపాడాల్సిన నరేంద్ర మోడి ప్రభుత్వం తన ప్రజావ్యతిరేక విధానాల్లో భాగంగా ఉపాధిహామీ చట్టాన్ని రద్దు చేసి విబిజిరామ్జీ పథకాన్ని ప్రవేశపెట్టి అన్యాయం చేసిందని ప్రగతిశీల మహిళా సంఘం ( పి ఓ డబ్ల్యు )జిల్లా కార్యదర్శి కెచ్చెల కల్పన విమర్శించారు. తిరిగి ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఆదివారం భద్రాచలంలోని అశోక్ నగర్ కాలనీలోని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కార్యాలయంలో జరిగిన సదస్సులో కల్పన మాట్లాడారు. ఈసదస్సుకు డివిజన్ అధ్యక్షురాలు మునిగెల మహేశ్వరి అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నూప సరోజిని మాట్లాడుతూ మహిళల పై ఎన్నో అత్యాచారాలు, మానభంగాలు, హత్యలువంటి ఘోరాలు జరుగుతున్నా, వాటిని అరికట్టలేకపోయారని ఆరోపించారు. ఈ సదస్సులో సి పి ఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్ర జాపంథా రాష్ట్ర నాయకులు కెచ్చెల రంగారెడ్డి , డివిజన్ నాయకులు దాసరి సాయి , శివ ప్రశాంత్ సుజాత ,సరళ, కుమారి, శారద, శాంతక్క, ఫీర్దోజ్ బ్లెసీ , లక్ష్మి ్మ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



## రామయ్య సేవలో జిల్లా కలెక్టర్ అంకిత్

***భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :*** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆదివారం స్వామి వారి దర్శనానికి వచ్చిన ఆయనకు దేవస్థానం ఈవో దామోదర్ రావు మరియు అర్చక స్వాములు దేవస్థానం సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. ముందుగా బలపీఠం వద్ద పూజలు నిర్వహించి, గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం లక్ష్మీ తాయారు అమ్మ వారిని, ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. అర్చక స్వాములు స్వామివారి పట్టు వస్త్రాలు అందించి విశిష్టతను తెలిపి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, అర్చకస్వాములు తదితరులు పాల్గొన్నారు.



## గర్భకోశ ముఖద్వారా క్యాన్సర్ నివారణకు హెచ్‌పివి

**- సర్పంచ్ మందా నాగరాజు**

**- సిహెచ్సి వైద్యులు ముక్కంటేశ్వరరావు**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** ఆడపిల్లకు ముఖ్యంగా 14 నుంచి 15 సంవత్సరాల వయసు గల పిల్లలకు గర్భకోశముఖ ద్వారా క్యాన్సర్ నివారణ కు హెచ్ పి తప్పనిసరి చేయించాలని సర్పంచ్ మంద నాగరాజు, సిహెచ్ సి సూపరిండెంట్ వైద్యులు ఆ ముక్కంటేశ్వరరావులు అన్నారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ఆదివారం హెచ్పివి వ్యాక్సినేషన్ కేంద్రాన్ని ఎంపీడీవో జములా రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ పి వి వ్యాక్సిన్ గురించి గ్రామాల్లో సబ్ సెంటర్ ఏఎన్ఎంల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఈ వ్యాక్సిన్ వేయించుకునే ముందు సంబంధిత ఆడపిల్లల ఆధార్ కార్డు వయసు నమోదు ఆన్లైన్లో గ్రామాల్లోని ఏఎన్ఎంల ద్వారా యాప్ లో రిజిస్టర్ చేయించుకోవాలని తెలిపారు. రిజిస్టర్ చేయించుకున్న వారికి మాత్రమే వ్యాక్సిన్ వేస్తారని పేర్కొన్నారు. సిహెచ్సిలో నెలరోజుల పాటు ఈ వ్యాక్సిన్ ప్రత్యేక వైద్యుల ద్వారా అందించనున్నామని తెలిపారు. ఈ వ్యాక్సిన్ ప్రత్యేక వైద్య శిబిరం ద్వారా కేవలం 14 నుంచి 15 సంవత్సరాల ఆడపిల్లలకు మాత్రమే అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మీరు శిబిరం నిర్వహించడం ఉన్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మిల్లెట్ బిస్కెట్స్ సభ్యురానికి రాష్ట్ర మంత్రులచే ఘన సన్మానం

**భద్రాచలం ప్రభాతవార్త :** గత సంవత్సరం జూన్ నెలలో భారత ప్రధాని



నరేంద్ర మోడీ భద్రాచలం ఐటీడీఏ తరపున గిరిజన మహిళలు తయారు చేస్తున్న మిల్లెట్ బిస్కెట్లు మరియు ఇతర పౌష్టికారమైన ఆహార పదార్థాలకు సంబంధించిన అంశం మన్ కిబాత్ లో ప్రశంసించడంతో ఈ సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాదు బంజారాహిల్స్ లోని కొమరం భీమ్ భవనంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున జరిగిన కార్యక్రమంలో వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క, వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టియన్ జెడ్ చంగ్తు, పి ఆర్ ప్రిన్సిపాల్ సెక్రటరీ మరియు ఐకెపి సీఈవో దివ్య దేవరాజన్ చేతుల మీదుగా భద్రాద్రి మిల్లెట్ బిస్కెట్లు సభ్యురాలు వెంకట్ లక్ష్మి ్మ కి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఐటీడీఏ పిఓ బి.రాహుల్ హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా మహిళ దినోత్సవ కార్యక్రమం

**సారపాక ప్రభాతవార్త:** సారపాక గ్రామపంచాయతీ కార్యాలయం, బుర్గంపాడ్ మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సారపాక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ, గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరాం నాయక్, ఉపసర్పంచ్ కన్నెదారి రమేష్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ, మహిళా శక్తి, మహిళా సాధికారతపై ప్రభుత్వం అన్ని రంగాల్లో మహిళల అభ్యున్నతి కోసం చేపట్టిన కార్యక్రమాల వివరాలు తెలియజేశారు.



## ఆర్టిసి డిపోలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :** భద్రాచలం ఆర్టిసి డిపో నందు ఆదివారం



అంతర్జాతీయ మహిళా వేడుకలు ఘనంగా జరిగాయి. ఆర్టీసీ మహిళా ఉద్యోగులకు, పురుష ఉద్యోగుల వారి సతీమణులకు ఆటల పోటీలు, పాటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ సీఐ పాల్గొనగా ముఖ్యఅతిథిగా డాక్టర్ జయ భారతి హాజరై మాట్లాడారు. మహిళ దినోత్సవ విశిష్టతను సమాజంలో మహిళలు ఉండవలసిన విధివిధానాలను మరియు అందరికీ ఆరోగ్య సూత్రాలను వివరించారు. మా సంస్థలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు పురుషులతో పోటీ పడుతూ వారి ప్రతిభను కనబరుస్తున్నారని ఇది ఎంతో ఆనందాయకమని తెలియజేశారు. కార్యక్రమంలో అల్లం నాగేశ్వరరావు, వెల్ఫేర్ కమిటీ సభ్యులు కవిత భద్రం, డ్రైవర్ కండక్టర్స్ మెకానిక్ సిబ్బంది సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి

**- తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు**

భద్రాచలం టౌన్,ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ఉదయం గం. 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడునని భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల మండలాధికారులు హాజరు అవుతున్నందున ప్రజలు తమ సమస్యలను సంబంధిత శాఖల అధికారులచే దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని తెలియజేశారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని ఆయన కోరారు.

## చైతన్యకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ఘనసన్మానం

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు పలువురు మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ తరుణంలో ధరణి ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకురాలు కనగాల చైతన్యను ఎమ్మెల్యే సన్మానించారు. తమ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూనెం కృష్ణ దొర,పలువురు మహిళా సంఘం నాయకురాళ్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**బూర్గంపహాడ్,ప్రభాతవార్త:**
బూర్గం పహాడ్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు భూక్య సుగుణ ల ఆధ్వర్యంలో ఆదివారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, సర్పంచులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మహిళా సర్పంచులను వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారు అని అన్నారు. మహిళల పట్ల గౌరవంగా వారికి ఒక గుర్తింపు ఉండేవిధంగా జిల్లా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మహిళా ప్రజాప్రతినిధులను శాలువాతో ఘనంగా సత్కరించి పూలబొకే అందించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ కన్వీనర్ మహమూద్ ఖాన్, సర్పంచులు కిషోర్ మంద నాగరాజు , నాయకులు ఇంగువ రమేష్ , కైపు శ్రీనివాసరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



**– ఇరవెండిలో**

మహిళా దినోత్సవ సందర్భంగా 22 గ్రామపంచాయతీ ఆవరణలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ బాబురావు, ఉప సర్పంచ్ మహంకాళి రామారావు, మాజీ ఎంపీటీసీ వల్లూరుపల్లి వంశీకృష్ణల ఆధ్వర్యంలో ,మహిళా వార్డు సభ్యులకు మహిళా కార్యదర్శికి శాలువాతో ఘనంగా సన్మానించి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రతి మహిళతో స్థానిక పల్లె ప్రకృతి వనంలో మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్పందన, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం కోసం రూ.5 లక్షల ఎల్ఓసీ మంజూరు

**– సిపిఎం నాయకుడు భయ్యా రాము సతీమణి జ్యోతికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సహాయం**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త: బూర్గంపహాడ్ ప్రాంతానికి చెందిన సిపిఎం నాయకుడు భయ్యా రాము సతీమణి జ్యోతి అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో హైదరాబాదులోని నిమ్స్ వైద్యశాలలో ఆమెకు మెరుగైన వైద్యం అందించేందుకు రూ.5 లక్షల ఎల్ఓసీ మంజూరు చేశారు. స్థానిక యువ నాయకుడు భజన ప్రసాద్ ఈ విషయాన్ని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన తక్షణమే స్పందించి ఎల్ఓసీపై సంతకం చేసి రూ.5 లక్షల సహాయాన్ని మంజూరు చేశారు. ఈ సందర్భంగా బాధితురాలి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల ఆరోగ్య సమస్యలపై ఆయన చూపుతున్న శ్రద్ధను మరోసారి ఇది రుజువు చేస్తుందని స్థానికులు పేర్కొన్నారు. తనను



గెలిపించిన ప్రజలకు ఎప్పుడైనా సహాయం చేయడానికి ముందుంటానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ ఉపసర్పంచ్ గుండే వెంకన్న, పినపాక నియోజకవర్గ యువజన ఉపాధ్యక్షుడు ఎడమకంటి సుధాకర్ రెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దునుకు రాము, మండల యువజన అధ్యక్షుడు నిమ్మల హరీష్ యాదవ్, పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులు పడుతున్న మహిళలకు చేయూత

**- ముగ్గురు మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** జీవితంలో వివిధ సంఘటనలకు ఊహించని ప్రమాదాలకు ఆర్థికంగా వెనుకబడిన ముగ్గురు మహిళలకు చిన్న అరుణాచల క్షేత్రం అండగా నిలిచింది ప్రపంచ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని దుమ్ముగూడెం మండలంలో ఆర్థికంగా వెనకబడిన ముగ్గురు మహిళలకు నరసాపురం గ్రామంలో ఉన్న చిన్న అరుణాచల క్షేత్ర వ్యవస్థాపకుడు శివనాగ స్వామి ఆధ్వర్యంలో మూడు కుట్టుమిషన్లను ఆదివారం దేవాలయ ప్రాంగణంలో ఆ మహిళలకు అందించారు దుమ్ముగూడెం మండల పరిధిలోని కే లక్ష్మీ ్మపురం గ్రామానికి చెందిన మట్ట రాజేశ్వరి జలకదంతనం గ్రామానికి చెందిన సారిరేగుబల్లి గ్రామానికి చెందిన ప్రశాంతి అనే మహిళలకు సుమారు 20వేల రూపాయల విలువ



చేసే మూడు కుట్టుమిషన్లను ఆలయ వ్యవస్థాపకుడు శివనాగ స్వామి మాతృమూర్తి అయిన రాజ్యం చేతుల మీదుగా వారికి అందించారు మహిళా దినోత్సవం రోజున ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు చిన్న అరుణాచలం క్షేత్రం ద్వారా సహాయం చేయడం ఆనందం కలిగిందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో చిన్న అరుణాచల క్షేత్ర అరుణ గణాలు సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 08;**
అశ్వాపురం మండలంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అంబరాన్ని అంటాయి. పలు గ్రామపంచాయతీలలో సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామంలో నిధులు నిర్వహిస్తున్న అంగన్వాడీలకు ఆశా వర్కర్లకు పంచాయతీ మహిళా సిబ్బందికి, పంచాయతీలోని మహిళా ప్రజాప్రతినిధులకు, గ్రామంలో సీనియర్ సిటిజెన్ గా ఉన్న మహిళలకు సన్మానాలు చేశారు. అశ్వాపురం, అనందపురం, గొందిగూడెం, తుమ్మలచెరువు, వెంకటాపురం, మొండికుంట, మిట్టగూడెం, తదితర గ్రామపంచాయతీ లలో నిర్వహించారు. మొండి కుంట సర్పంచ్ మర్రి సంధ్య ఆధ్వర్యంలో వివిధ రంగాలకు చెందిన మహిళలకు పుష్పగుచ్చాలు ఇచ్చి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమానికి ముందుగా గ్రామానికి చెందిన పగడాల వెంకటరెడ్డి మహిళలను ఉద్దేశించి పాడిన కార్యేషు దాసి



కరణేషు మంత్రి అనే గీతం సబికులను ఆనందపరిచింది. అశ్వాపురం మండల కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో ఆ పార్టీ మహిళా నాయకులను ఘనంగా సన్మానించారు. మండల వ్యాప్తంగా ఆయా గ్రామ పంచాయతీలలో మండల కేంద్రంలో జరిగిన వేడుకల్లో గ్రామ పంచాయతీల సర్పంచులు, బానోత్ సదర్ లాల్, ముర్రం సమ్మయ్య , జిమ్మ ఝాన్సీ, మచ్చ నరసింహారావు, తాటి వెంకటలక్ష్మి, ఉపసర్పంచ్లు అంగన్వాడీలు ఆశా కార్యకర్తలు గ్రామపంచాయతీ మహిళా సిబ్బంది, మహిళా ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు ఘన సన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 08:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు విజన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉమెన్స్ డే ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సమితి సింగారం



గ్రామపంచాయతీ 5వ వార్డ్ మెంబర్ శ మానస , డాక్టర్ జయ శ్రీ , డాక్టర్ సంఘమిత్ర టీచర్ గాయత్రి, వార్డెన్స్ కౌసల్య, పార్వతి, కాలేజ్ వర్కర్ సుజాతలను సన్మానించారు . ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు విజన్ ప్రెసిడెంట్ బి. సురేష్, సెక్రటరీ పి కృష్ణ, ట్రెజరర్ వి కిరణ్, క్లబ్ సభ్యులు వి బాబురావు, బి కిరణ్, ప్రసాద్, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

**– ప్రపంచ మహిళ దినోత్సవం సందర్భంగా సన్మానించిన పర్ణశాల మాజీ సర్పంచ్**

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని



పురస్కరించుకుని దుమ్ముగూడెం మండలం పర్ణశాల గ్రామపంచాయతీ పరిధిలోని సీతానగరం గ్రామంలో మహిళా పారిశుద్ధ్య కార్మికులను అంగన్వాడీ టీచర్లు మహిళా వార్డు మెంబర్ల ను ఆదివారం ఘనంగా సన్మానించారుపర్ణశాల మాజీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి ్మ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీకి చెందిన మహిళా పారిశుద్ధ్య కార్మికులను అంగన్వాడీ టీచర్స్. మహిళా వార్డు మెంబర్లు మహిళలను శాలువాలు కప్పి సత్కరించి వారి సేవలను కొనియాడారు గ్రామ పరిశుభ్రత కోసం ప్రతిరోజూ శ్రమిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న వారి కృషి అమూల్యమని అలాగే అంగన్వాడీ టీచర్స్ గర్భిణీలకు చిన్న పిల్లలకు ఎంతో సేవ చేస్తున్నారని ఆమె అన్నారు ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి మాట్లాడిన తెల్లంవరలక్ష్మి ్మ మహిళలు సమాజానికి బలమైన స్థంభమని తెలిపారు కుటుంబాన్ని మాత్రమే కాకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య మహిళా కార్మికులు చేస్తున్న సేవలు ఎంతో గొప్పవని అన్నారు వారి కృషి సమాజానికి ఆదర్శమని కొనియాడారు. మహిళలు ధైర్యం ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి ప్రతి రంగంలో విజయాలు సాధించాలని ఆమె ఆకాంక్షి ంచారు మహిళల సేవలకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తెల్లం హరికృష్ణ సీనియర్ నాయకుడు ఆకుల లక్ష్మీ ్మపతి నాని బాబు మాజీ ఎంపిటిసి తెల్లం భీమరాజు పర్ణశాల ఉపసర్పంచ్ వాగ శ్రీధర్ మాజీ ఉపసర్పంచ్ సవలం భద్రయ్య మాజీ వార్డు మెంబర్ పోడియం వెంకటరమణ తాజా వార్డ్ మెంబర్లు ఉమామహేశ్వరి సకినం శిరీష సకినం వెంకటరమణ వాగే అల్లేసు శ్యామల మునెమ్మ. పూనం కుమారి. ముంటే నవీన్ కుమార్. పూనమ్ సురేష్ గ్రామస్థులు పాల్గొని అభినందించారు.

## ప్రపంచ శాంతి కోసం క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనలు

**కల్లూరు, మార్చ్ 8, ప్రభాతవార్త:**
కల్లూరు మండల పరిధిలోని పెద్ద కోరుకొండి విచారణ పరిధిలో ఉన్న గ్రామీణ ప్రాంతాలలో ఆదివారం ప్రపంచ శాంతి కోసం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఫాదర్ వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా ఉండాలని శాంతి సమాధానాలతో ప్రజలు జీవిస్తూ ఉండాలని పోప్ లియో ఆదేశాల మేరకు శాంతి కోసం అన్ని గ్రామాలలో ఉన్న ఆర్సీ ఎం చర్చిలలో కతోలిక క్రైస్తవులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు . ఆంధ్ర, తెలంగాణ పీఠాధిపతులు ఉత్తర్వులు మేరకు దేశాల మధ్య శాంతి సమాధానం ఉండాలని కోరుతూ క్రీస్తు భగవంతుని ప్రత్యేక ప్రార్థనలు క్రైస్తవులు చేశారు. ఈ కార్యక్రమంలో మత గురువులు అంతోని, కన్య స్త్రీలు, ఉపదేశకులు, క్రైస్తవులు, సంఘ పెద్దలు, యువతీ యువకులు, ఎర్రబోయినపల్లి, చెన్నూరు, పెద్ద కోరుకొండి, చిన్న కోరుకొండి, తాళ్లూరు వెంకటాపురం తదితర క్రైస్తవ సంఘాలు వారు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు

**పాల్వంచ టౌన్, మార్చి 08(ప్రభాత వార్త):**



శ్రీ కనకదుర్గ దేవస్థానం వ (పెద్దమ్మగుడి)లో ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుంచే జిల్లా నలుమూలలతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు వచ్చి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు ప్రత్యేక దర్శనం, ఉచిత పులిహోర ప్రసాదం, మంచినీటి వసతి వంటి ఏర్పాట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎస్. రజనీకుమారి ఆదేశాల మేరకు ధర్మకర్తల మండలి సభ్యులు పర్యవేక్షి ంచారు.

# శ్రామిక మహిళల ఉపాధిపై దాడికి వ్యతిరేకంగా పోరాడుదాం...

## - రైటర్ బస్తీలో మహిళలకు ఆటల పోటీలు

**కొత్తగూడెం టౌన్, మార్చి 8 ప్రభాతవార్త:**

శ్రామిక మహిళల ఉపాధి పై దాడికి వ్యతిరేకంగా పోరాడాలని మహిళల స్ఫూర్తితో సాధించుకున్న హక్కులను కాపాడుకుందాం అని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మంగా విజయ్ పిలుపునిచ్చారు. మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన సదస్సు మహిళా కార్మిక సంఘం నాయకులు కామ్రేడ్ ఆదిలక్ష్మి ్క, కామ్రేడ్ కరుణ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో పిఓడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మంగా విజయ్ మాట్లాడుతూ 79 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో మహిళలకు జీవించి హక్కును హరింప చేస్తున్న పాలకులు పిల్లల అక్రమ రవాణాలకు మద్యం మాదకద్రవేయులను నీలి చిత్రాలను పబ్లిక్ గా ఈ ప్రభుత్వాలు బహిరంగ పరుస్తున్నాయని ఈ దేశ సంస్కృతిని దెబ్బతీస్తూ అవినీతి అబద్దాలను ప్రచారం చేస్తున్నాయని వారన్నారు. మహిళలు ఆనాడు ఎంతో స్ఫూర్తితో పోరాడి ఎనిమిది గంటల పని విధానం మెరుగైన పని ఉద్యోగ భద్రత కార్మిక హక్కుల కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించారని ఆ ఉద్యమం ప్రపంచవ్యాప్తంగా అల్లుకుపోయిందని ఆ క్రమంలోనే ప్రపంచ శ్రామిక మహిళా పోరాట దినంగా మార్చి 8ని ప్రకటించారని వారు అన్నారు.



గ్రామీణ ప్రాంతంలో పనిచేస్తున్న మహిళలకు ఉన్నటువంటి ఉపాధి హామీ చట్టాన్ని కూడా నిర్వీర్యం చేసి భీమ్ జి రామ్ జి అనే కొత్త చట్టాన్ని తీసుకువచ్చి ఈ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని వారు అన్నారు. మణుగూరు సింగరేణి స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీలత,కొత్తగూడెం సింగరేణి టీచర్ రమాదేవి మాట్లాడుతూ... అంతర్జాతీయ మహిళా దినోత్సవం కి ఒక ప్రాధాన్యత ఉన్నదని ఈ సందర్భంగా మహిళలు చేసిన త్యాగాలని వారు గుర్తు చేశారు. మహిళలు నేటి సమాజంలో అన్ని రంగాలలో ముందున్నారని దివి నుండి ఆకాశం వరకు అన్ని ఉపాధి పనిచేస్తున్నారని ఇది ఒక హర్షించ దగ్గ విషయం అని వారన్నారు. ఈ కార్యక్రమంలో జే టి ఓ సాంబశివరావు, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు, కొత్తగూడెం ఏరియా కార్యదర్శి యన్ సంజీవ్ మరియు మహిళా కార్మిక సంఘం నాయకురాలు రాపర్తి లక్ష్మి ్క మరియా నాగమణి సంధ్య రాధా నిర్మల హుస్సేన్ బి పద్మ లక్ష్మి ్క శాంత నరసింహా కృష్ణ రామకృష్ణ భగవాన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణపై అవగాహన పెంచాలి

## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన

**చుంచుపల్లి, మార్చి 8 ప్రభాతవార్త:**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో గ్రామీణ ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ వ్యర్థాల నిర్వహణపై ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ఆదివారం చుంచుపల్లి మండలం నందతండా గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్‌ను సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న కార్యకలాపాలను పరిశీలించారు. గ్రామంలో ఉత్పత్తి అయ్యే ప్లాస్టిక్ వ్యర్థాలను సక్రమంగా సేకరించి శుద్ధి చేసి వినియోగించే విధానంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ స్థాయిలో వ్యర్థాల వర్గీకరణ, సేకరణ, నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం సుజాతనగర్ మండలం సీతంపేట బంజారా గ్రామపంచాయతీలో స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామస్థులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ



సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో తడి వ్యర్థాలు, పొడి వ్యర్థాలు వేర్వేరుగా వర్గీకరించి ఇవ్వడం ద్వారా గ్రామాలు పరిశుభ్రంగా ఉండటానికి సహకరించాలని ప్రజలకు సూచించారు. వ్యర్థాలను సరైన విధంగా వేరు చేయడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యకరమైన జీవన విధానం సాధ్యమవుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలు గ్రామ స్థాయిలో పరిశుభ్రత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె కోరారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, వ్యర్థాలను సరైన పద్ధతిలో నిర్వహించడం ద్వారా గ్రామాలను పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా మార్చుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పీఓ, స్వచ్ఛ భారత్ మిషన్ కన్సల్టెంట్, సంబంధిత ఎంపీడీవోలు, గ్రామ సర్పంచులు, స్వయం సహాయక సంఘాల మహిళలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# పేద ముస్లింల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

## - నియోజకవర్గంలో 1260 మందికి రంజాన్ తోఫా మంజూరు

## - కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం, మార్చి 8 ప్రభాతవార్త:**

మైనార్టీ కుటుంబాల జీవన స్థితిగతులు మెరుగుపడాలని, అందుకోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. కొత్తగూడెం పట్టణంలోని మసీదే బైతుల్లాలో నియోజకవర్గ వ్యాప్తంగా 1260 మంది నిరుపేద ముస్లిం కుటుంబాలకు మంజూరైన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేవలం పండుగ కానుకలకే పరిమితం కాకుండా ముస్లిం మైనార్టీల సామాజిక, ఆర్థికాభివృద్ధి కోసం శాశ్వత ప్రాతిపదికన పథకాలు అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో నిరుపేద ముస్లిం సోదరులు సంతోషంగా పండుగ జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ తోఫా కిట్లను అందజేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ బస్తీల్లో ఉన్న అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఈ కానుక అందేలా అధికారులు పారదర్శకత పాటించాలని సూచించారు. రంజాన్ పండుగ క్రమశిక్షణకు,



మానవత్వానికి గొప్ప సందేశాన్ని ఇస్తుందని కొనియాడారు. సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడుకుంటూ, అన్ని మతాల వారు అన్నదమ్ముల్లా కలిసిమెలిసి జీవించాలని పిలుపునిచ్చారు. పేదల సంక్షేమం కోసం, వారి హక్కుల పోరాటంలో తాము నిరంతరం ముందుంటామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. మైనార్టీల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సీఐ ఇంద్రాసిన రెడ్డి, ముస్లిం మైనారిటీ రాష్ట్ర నాయకులు నయీమ్ ఖురెషి, అభిద్ హుస్సేన్, ఎస్ కే ఫహీమ్, ఎండి యూసఫ్, జాఫర్ ఖురేషి, జానీ, రంజాన్ ఖాన్, సిపిఐ నాయకులు గెద్దాడు నగేష్, నేరెళ్ల రమేష్, మాచర్ల శ్రీనిబస్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయంచారి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవ వేడుకలు

## - ఎస్సై కళ్యాణి,కస్తూరి,ప్రశాంతిలను సన్మానం చేసిన ఖాసిం

**పాల్వంచ టౌన్ ,మార్చి 08(ప్రభాతవార్త):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఖాసిం పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు శ్రీ వెంకటేశ్వర కళా నాట్యమండలి అధ్యక్షుడు జూనియర్ గద్దర్ భాషా ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో పాల్వంచ ఎస్సై కళ్యాణి, కస్తూరి, ప్రశాంతిని సన్మానించారు.ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి, బొకే అందజేసి స్వీట్లు తినిపించి ఘనంగా అభినందనలు తెలిపారు. సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ ఆదర్శంగా



నిలుస్తున్నారని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖాసిం భాషా, రిపోర్టర్ సంతోష్,కృష్ణ,నిమ్మల రాంబాబు,అలీ వెంకట్, రామారావు, వెంకన్న, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.




# మహిళా సాధికారికతోనే సమాజ అబివృది : ఎస్పీ రోహిత్ రాజు

## - పోలీసు శాఖలో మహిళా అధికారులు, సిబ్బంది సేవలు అభిందనీయం

## - జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**కొత్తగూడెం క్రైమ్, మార్చి 8 ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా మహిళామణులకు శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ శాఖలో పురుషులతోపాటు సమానంగా విధులు నిర్వర్తిస్తూ మహిళా అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా తమ వంతు పాత్రను పోషిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. కుటుంబ బాధ్యతలతో పాటు విధి నిర్వహణలో కూడా పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న మహిళామణులకు ఈ సందర్బంగా ధన్యవాదాలు తెలియజేసారు.

**- జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు...**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ సూచనలతో సబ్ డివిజన్ల వారీగా పోలీస్ శాఖలో పనిచేస్తున్న మహిళా అధికారులు , సిబ్బందిని అధికారులు ఘనంగా సన్మానించారు. భద్రాచలం సబ్ డివిజన్లో పోలీస్ శాఖలో పనిచేస్తున్న మహిళ పోలీస్ అధికారులు, సిబ్బందిని ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు.కొత్తగూడెంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్లో డిఎస్పి ఆదినారాయణ ఆధ్వర్యంలో సబ్ డివిజన్లోని మహిళా పోలీస్ అధికారులు,సిబ్బందిని ఘనంగా సత్కరించారు. పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో సబ్ డివిజన్లో విధులు నిర్వర్తించే మహిళా అధికారులను డిఎస్పీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.

# పదో తరగతి విద్యార్థులకు కౌన్సిలింగ్

## - ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్లు పంపిణీ

**చుంచుపల్లి, మార్చి 8 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం రుద్రంపూర్ పంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సామాజిక సేవకురాలు కంచె సంకీర్తన ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా అధికారి (ఎంఈఓ) బాలాజీ మాట్లాడుతూ... పదో తరగతి విద్యార్థుల జీవితంలో కీలకమైన దశ అని, ఇది భవిష్యత్తుకు పునాది వంటిదని అన్నారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రణాళికబద్ధంగా చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. పరీక్షల సమయంలో భయపడకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా కంచె సంకీర్తన మాట్లాడుతూ... విద్యార్థులు పట్టుదలతో చదివి తమ తల్లిదండ్రులు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదివితే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని సూచించారు. పరీక్షలను భయపడకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని, విజయం సాధించేందుకు కృషి చేయాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామిక్ హింద్ సభ్యులు షమీం తదితరులు పాల్గొని విద్యార్థులకు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళలకు సముచిత గౌరవం తప్పనిసరి

## - ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**మధిర మార్చి 8 ప్రభాతవార్త :** సమాజంలో స్త్రీలు మహిళలు యువతులు బాలికల పట్ల గౌరవప్రదమైన గుర్తింపు లభించినప్పుడే సమాజానికి శ్రేయస్సు జరుగుతుందని పలువురు పేర్కొన్నారు జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మధిర పట్టణంలో స్విమ్మర్స్ అసోసియేషన్, యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం, మధిర పురపాలక సంఘం, మధిర పట్టణ రూరల్ పోలీస్ కార్యాలయాల్లో మధిర సేవాసమితి తదితర స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. సమాజంలో గుర్తింపు పొందిన ఉద్యోగినులతో పాటు కౌన్సిలర్లను సర్పంచులను మహిళా ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాలలో సిమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జంగా నర్సిరెడ్డి, యుటిఎఫ్ బాధ్యులు, మున్సిపల్ కమిషనర్ అరగల సంపత్ కుమార్, పట్టణ రూరల్ సిఐలు దోమల రమేష్, డి మధు మాట్లాడుతూ, సృష్టికి మూలం గా ఆదిశక్తి అవతారంగా ఉన్న మహిళలకు మన దేశ సంస్కృతి సాంప్రదాయాల ఆచరణలు, సామాజిక దృక్పథం అలవర్చుకునే విధంగా ప్రతి కుటుంబం బాధ్యతాయుతమైన పాత్రను నిర్వహించాల్సిన అవసరం ఉన్నది అన్నారు. చట్టంలో మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలను కల్పించే దిశగా జరుగుతున్న కృషిని సద్వినియోగం చేసుకుంటూ విద్యా ఉద్యోగ అవకాశాలలో తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని పొందేందుకు సమాజంలో వివిధ హోదాల్లో నిలిచిన వారిని స్పూర్తిగా తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం గ్లోబలైజేషన్ ప్రక్రియల తో విస్తృతమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని తమ పిల్లల భవిష్యత్తు ఉజ్వలం చేసుకునే దిశగానే తల్లిదండ్రులు నియంత్రణ తో కూడిన పర్యవేక్షణ చేపట్టాలని అది మన ఇంటి నుండే ప్రారంభం కావాలని కోరారు. మహిళ సాధికారతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థిక స్వావలంబన దిశగా మహిళ శక్తి అడుగుల యాలని కోరారు. మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత తోపాటు మధిర రూరల్ ఎస్ ఐ లక్ష్మి భార్గవి ,పట్టణ ఎస్ ఐ నవిత కౌన్సిలర్లను, ఆయా శాఖల ఉద్యోగులను అసోసియేషన్ లోని మహిళలందరినీ ఘనంగా సన్మానించారు.

# 99 రోజుల ప్రణాళిక పనులను పరిశీలించిన డిపిఓ



**బోనకల్, ప్రభాతవార్త :** మండలంలోని ముష్టికుంట్ల గ్రామపంచాయతీలో సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రణాళికలోని పనులను డిపిఓ తేజావత్ రాంబాబు. ఎంపీడీవో ఆర్ రమాదేవి. పంచాయతీ కార్యదర్శి పర్యటించారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ అమిరేసి సీతయ్య అంగనవాడి టీచర్ బంధం నిర్మల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయినపల్లి వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శి బంధం నాగేశ్వరావు మండల మహిళ అధ్యక్షురాలు అమిరేసి ప్రమీల నాయకులు బంధం హుస్సేన్ బంధం వెంకన్న బంధం వెంకటస్వామి బంధం జానకి రాములు బాలబోయిన కృష్ణ బంధం రంగా పాల్గొన్నారు.

# సత్సంగమంలో టాపర్ బండి జ్యోతి రంజన్





**బోనకల్, ప్రభాతవార్త :** పల్లెప్రపంచం ఫౌండేషన్ ఆధ్వర్యంలో చొప్పకట్లపాలెం గ్రామంలో మూడు రోజుల పాటు జరిగిన సత్సంగమం కార్యక్రమంలో బండి జ్యోతి రంజన్ టాపర్ గా నిలిచినట్లు సంస్థ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. సత్సంగమం కార్యక్రమం ముగింపు సందర్భంగా శనివారం రాత్రి ఎవరు బాగా అవగాహన చేసుకున్నారనేదానిపై క్విజ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అవగాహన చేసుకుని మంచిగా ప్రజెంట్ చేసిన బండి జ్యోతి రంజన్ ప్రథమ బహుమతి సాధించాడు. ప్రశ్నలుజవాబులు విభాగంలో దారెల్లి దీక్షిత, రచ్చా రాఘవేంద్రలు ప్రథమములుగా నిలిచారు. మూడు రోజుల కార్యక్రమంపై ఉపన్యాసం చెప్పినవారిలో యడ్లపల్లి క్రాంతిశ్రీ ప్రథమ స్థానంలో నిలిచింది. వీరికి పల్లెప్రపంచం ఫౌండేషన్ తరపున బుక్స్ బహుమతిగా అందిస్తారని తెలిపారు. మూడు రోజుల పాటు సత్సంగమంలో పార్టిసిపేట్ చేసినవారిలో పెద్దలు మినహాయించి విద్యార్థులు అందరికీ బహుమతి ఇస్తామని మూడవ వార్డు సభ్యులు బోయినపల్లి పున్నయ్య ప్రకటించారు. కార్యక్రమం ముగింపు కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు పల్లా కొండలరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిరంతరాయంగా జరిపేందుకు కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు, చొప్పకట్లపాలెం సర్పంచ్ కాటేపల్లి అశ్విని మాట్లాడుతూ సత్సంగమం నిరంతరం జరిగేందుకు తనవంతు సహకారం అందించనున్నట్లు తెలిపారు. వార్డు సభ్యులు బోయినపల్లి పున్నయ్య, కొండేటి అప్పారావు, భక్తాంజనేయస్వామి దేవాలయం పూజారి వజ్రాల రాధాకృష్ణ, కాపూరి నరసింహా రావు, ఇమ్మడి వెంకటేశ్వర్లు, దారెల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె ప్రగతి పనులు పరిశీలిస్తున్న జిల్లా పంచాయతీ రాజ్ అధికారి ధారావత్ రాంబాబు





**బోనకల్, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన ప్రజా పాలనప్రగతి పాలన అనే కార్యక్రమంలో భాగంగా ఆదివారం బోనకల్ మండల కేంద్రంలో సర్పంచ్ ఉప సర్పంచ్ బానోతు జ్యోతి కొండ ఆధ్వర్యంలో గ్రామంలో అనేక ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు ప్రారంభించారు. గ్రామంలో డ్రైనేజీలు బాగు చేయుట, రోడ్లకు ఇరువైపులు ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ పారిశుద్ధ్య పనులు పరిశీలించడానికి ఖమ్మం జిల్లా పంచాయతీ రాజ్ ధారావత్ రాంబాబు. అధికారి పరిషత్ అభివృద్ధి అధికారిని ఆర్ రమాదేవి పరిశీలించారు. గ్రామంలో ఎక్కడా లేని విధంగా చెత్త డ్రమ్ములను విస్తృతంగా ఏర్పాటు చేయడాన్ని చూసి డిపిఓ, ఎండిఓ సర్పంచ్ ఉపసర్పంచ్ లను అభినందించారు. బోనకల్ గ్రామ అఖిలపక్ష నాయకులు ప్రజా పాలనప్రగతి పాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. బ్యానర్ పట్టుకొని వీధుల వెంట తిరుగుతూ పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. సర్పంచ్ ఉప సర్పంచ్ బానోతు జ్యోతి బానోతు కొండ ఆధ్వర్యంలో గ్రామంలో చేపిస్తున్న పారిశుధ్య పనులను చూసి డిపిఓ, ఎండిఓ వారి ఇరువురిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోల రాజేశ్వరి, ఏపిఎం వెంకటేశ్వర్లు, అఖిలపక్ష నాయకులు గుండపనేని సుధాకర్ రావు, తేళ్లూరి రమేష్, చిట్టోజు శ్రీనివాస్ గాలి దుర్గారావు, తోటపల్లి స్వామి, తెల్లాకుల శ్రీనివాసరావు, గుగులోతు నాగేశ్వరరావు, గంగుల శ్రీనివాసరావు, గుగులోతు రమేష్, గంగుల పుల్లయ్య, బానోతులక్ష్మి,అంతటి రవి ప్రసాద్,భూక్య గోర్క, పాసంగులపాటి కోటేశ్వరరావు, మోర్ల వంశీ, ఒరుగు నరసింహారావు, మరీదు కనకయ్య, వార్డు నెంబర్లు ఉప్పర శ్రీను, అంతోటి శ్రీను, ఎస్.కె మీరా సాహెబ్, మరీదు శేషు, గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ మంద నాగరాజు, మరీదు కుమార్, గాదె వెంకటేశ్వర్లు, అంతోటి రమేష్, ధరావత్ బాలకృష్ణ, గుగులోతు వెంకటేశ్వర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# పెంచిన గ్యాస్ ధరలు తక్షణమే తగ్గించాలి..

## – ధర్నా నిర్వహించి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన సిపిఎం శ్రేణులు..

**మధిర మార్చి 8 ప్రభాతవార్త :**



కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరల పెంపు నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఆదివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. స్థానిక వైయస్సార్ సర్కిల్ వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిర్ణయాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వాన ప్రభుత్వం పేద ప్రజల పై పనులు భారాలు వేసి సంపన్నులకు పన్ను రాయితీలు ఇస్తుందని అన్నారు. ఫలితంగా ప్రజలు ఉపయోగించే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అన్నారు. దేశంలో కార్పొరేట్ కంపెనీలకు మేలు చేసేందుకే ధరలు పెంచుతున్నారని సాధారణ ప్రజలు దరాఘాతం వల్ల పడుతున్న ఇబ్బందులను కేంద్ర ప్రభుత్వం గమనించలేక పోతుందని అన్నారు. సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు ఈ నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శీలం నరసింహారావు మందసైదులు పడకంటిమురళి ఓట్లశంకర్రావు తేలపోలు రాధాకృష్ణ మఠం శ్రీనివాసరావు తలుపుల సాంబయ్య పెంటి వెంకట్రావు షేక్ శుకూర్ సిద్దాసాహెబ్ ఎరుబోయిన రాము నాయకులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం..

**బోనకల్, ప్రభాతవార్త :** 115 వ అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని బోనకల్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతిని గ్రామ పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరిని శాలువాతో ఘనంగా సన్మానించి బొకేని అందజేశారు. అనంతరం సర్పంచ్, ఉప సర్పంచ్ బానోతు కొండ జ్యోతి గ్రామపంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి, బానోతు లక్ష్మి కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారిని రమాదేవిని శాలువాతో ఘనంగా సన్మానించి బొకే అందజేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను సన్మానించారు. అఖిలపక్ష నాయకులు గుండపనేని సుధాకర్ రావు, తేళ్లూరి రమేష్, గాలి దుర్గారావు, గుగులోతు నాగేశ్వరరావు, తెల్లాకుల శ్రీనివాసరావు, చిట్టోజు శ్రీనివాస్,గుగులోతు రమేష్, తోటపల్లి స్వామి, మోర్ల వంశీ, అంతటి రవి ప్రసాద్, ఒరుగు నరసింహారావు, వార్డు నెంబర్లు ఉప్పర శ్రీను, అంతటి శ్రీను, ఎస్ కే మీరా సాహెబ్ తదితరులు సన్మానించారు.



# త్రివేణి సరస్వతి క్యాంపస్‌లో ఫన్ ఫెస్ట్ - ఫేర్వెల్ వేడుకలు





**లక్ష్మీదేవిపల్లి, మార్చి 8 ప్రభాతవార్త:**
కొత్తగూడెం లోని త్రివేణి సరస్వతి క్యాంపస్ హాస్టల్ విద్యార్థిని విద్యార్థులకు, ఫన్ ఫెస్ట్ ఫేర్వెల్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం డివిజన్ డీఎస్పీ ఆదినారాయణ, లక్ష్మీదేవిపల్లి సీఐ వెంకటేశ్వరరావు , ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల అధినేతలు మాచవరపు కోటేశ్వర రావు , గొల్లపూడి జగదీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థి జీవితం విలువైనది , చెడు అలవాట్లకు లోనూ కావద్దు అని తెలిపారు. వ్యక్తిగత జీవితానికి , సెల్ ఫోన్ యొక్క అనుబంధం గురించి వాటి యొక్క మంచి చెడులను తెలిపారు. విద్యార్థులకు మానవతా విలువలు గురించి వివరించారు. విద్యార్థులకు వారు వారి జీవితం లోని వివిధ దశల గురించి తెలిపారు. తల్లిదండ్రులు ,విద్యార్థుల అనుబంధాలను తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు , విందు ,వినోదభరిత కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని , విద్యార్థులకు త్రివేణి విద్యాసంస్థల అధినేత గొల్లపూడి వీరేంద్ర చౌదరి , సీఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ , ప్రిన్సిపల్స్ నేతాజీ , శ్రీనివాస్ సింగ్ , సూర్యనారాయణ మూర్తి , సౌజన్య కృతజ్ఞతలు తెలియజేశారు.

# నర్సింగ్ వృత్తి పవిత్రమైనది... సమాజ సేవకు అంకితం కావాలి

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**





**పాల్వంచ టౌన్, మార్చి 8 ప్రభాతవార్త:**
సమాజంలో నర్సింగ్ వృత్తి ఎంతో పవత్రమైనదని, అకోర్స్ ను చదవటానికి ముందుకు వచ్చిన మీరు సమాజ సేవకు అంకితం కావాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆరోరా నర్సింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే ను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినిలు చేసిన నృత్యాలు అలరించాయి. ముందుగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాష, కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్, వైస్ చైర్మన్ సుగుణ లు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ హరిబాబు అతిధులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... నర్సింగ్ కోర్సు ను తీసుకున్న విద్యార్థినిలు కష్టపడి చదివి ఎదగాలన్నారు. సమాజంలో ఎన్నో వృత్తులు ఉన్నా కానీ అత్యుత్తమైనది నర్సింగ్ వృత్తి అన్నారు. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఇతరుల ప్రాణాలను కాపాడే వృత్తి లో ఉన్నందుకు మీరు గర్వపడాలన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో నర్సులు చేసిన సేవను వెలకట్ట లేనిది అన్నారు. ఈ సమావేశ అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనారు. ఈ కార్యక్రమంలో సి పి ఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేశ్, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి, కార్పొరేటర్ విశ్వం, సిపిఐ నాయకులు పూర్ణ , కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కోనేరు చిన్ని ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు



**కొత్తగూడెం టౌన్, మార్చి 8 ప్రభాతవార్త:**
అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోనేరు సతయ్యనారాయణ(చిన్ని) ఆధ్వర్యంలో సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. సర్పంచ్ బానోతు రాణి, మాజీ శ్రీనగర్ ఎంపీటీసీ కొల్లు పద్మ, లక్ష్మీ ్మదేవిపల్లి ఎంపీటీసీ తేజావత్ భద్రమ్మ, అంగన్వాడి టీచర్లు పుష్ప, అంజలి, విజయశ్రీ, అశ్విని, అంజమ్మ, విజయలక్షి ్మ, చిన్న దేవి, శ్రీలత, పుష్పలతామని, గంగ ఆడబిడ్డలను గౌరవించి వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం కోనేరు చిన్ని మాట్లాడుతూ... మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని విద్యా ఉపాధి రాజకీయాలు సామాజిక సేవ వంటి అన్ని రంగాల్లో మహిళలు తన ప్రతిభను నిరూపిస్తూ ముందుకు సాగుతున్నారని మహిళల సాధికారత సమాజ అభివృద్ధికి పునాది అని మహిళలు ధైర్యంగా తమ లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు సాగాలని అమ్మగా అక్కగా చెల్లిగా బిడ్డగా ప్రతి ఒక్క పాత్రలో నిమగ్నమై ఆ పాత్రకు తగ్గట్టుగా నడుచుకుంటూ కుటుంబానికి సమాజానికి మంచి పేరు తెచ్చే విధంగా ఉన్నారని వారిని చూస్తే చాలా గర్వంగా ఉంటుందని మరొక్కసారి తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులందరికీ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోకార్పొరేటర్లు రావి రాంబాబు, హరిహర యాదవ్, కొండలరావు, బావ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ యోగ టీచర్‌కు సన్మానం...

**లక్ష్మీ ్మదేవిపల్లి, మార్చి 8 ప్రభాతవార్త:**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం ఐ డి ఓ సి కార్యాలయం లో శనివారం వేడుకలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ చేతుల మీదుగా వివిధ రంగాల్లో ఉత్తమ సేవలు అందిస్తున్న మహిళా మణులను సన్మానించి ప్రశంసా పత్రాలను అందజేశారు. లక్ష్మీ ్మదేవిపల్లి మండలంలో ఉత్తమ యోగా టీచర్ గా అవార్డు అందుకొని అందరికీ యోగా నేర్పుతూ ఉచిత సేవలు అందిస్తున్న ప్రమీలకు సన్మానించారు. ఆమె అందిస్తున్న సేవలను కొనియాడారు.

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి : జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం, మార్చి 8 ప్రభాతవార్త:**
స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# బ్రహ్మ కుమారీస్ వేదికగా మహిళా దినోత్సవం..

**కొత్తగూడెం టౌన్, మార్చి 8 ప్రభాతవార్త:**



ప్రతి మహిళ తన స్వ శక్తి తో జీవితంలో ముందుకు వెళుతూ అన్ని విషయాలను ఆత్మ స్థైర్యం తో ఎదుర్కొనాలి అని అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో బ్రహ్మ కుమారీస్ వేదికగా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతా మహాలక్ష్మి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై రమాదేవి, గణేష్ టెంపుల్ ఈవో రజని కుమారి, శ్రీనగర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ బానోత్ రాణి, డాక్టరు నమ్రత, సింగరేణి మెయిన్ హాస్పటల్ అడిషనల్ సీఎంఓ డాక్టర్ ఉషా పాల్గొన్నారు. బ్రహ్మ కుమారీస్ వారు సుమారు 20 వివిధ రంగాల్లో లోని 100 మంది మహిళా మణులులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మ కుమారీస్ బ్రాంచ్ నిర్వాహకులు బీకే మహేశ్వరీ, బీకే అంజలి పాల్గొన్నారు.

# కొత్తగా అడవి ఆక్రమణ జరగకుండా పూర్తి సహకారం...

- పోడు సాగుదారులపై నిర్బంధాలు వద్దు
- పేదల సాగు భూములను స్వాధీనం చేసుకునే చర్యలకు స్వస్తి చెప్పండి
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం, మార్చి 8 ప్రభాతవార్త:**



పోడు సాగుదారులపై నిర్బంధాలు ఆపాలని, అనాదిగా సాగు చేసుకుంటున్న పోడు భూములను స్వాధీనం చేసుకునే చర్యలకు స్వస్తి చెప్పాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అటవీశాఖ అధికారులకు సూచించారు. లక్షీ ్మదేవిపల్లి మండల పరిధిలోని జిల్లా అటవీశాఖ అధికారి కార్యాలయంలో అటవీ శాఖా అధికారులు, స్థానిక నాయకులు, పోడు రైతులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... జిల్లాలో, ముఖ్యంగా కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో ఏళ్లుగా పోడు భూములను నమ్ముకుని జీవిస్తున్న గిరిజనులను ఇబ్బందులకు గిరిచేయొద్దన్నారు. నిరుపేదలు సాగు చేసుకుంటున్న భూములను స్వాధీనం చేసుకోవడం వల్ల వారి ఉపాధి దెబ్బతింటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సాగులో ఉన్న భూముల్లో కందకాలు తవ్వడం, మొక్కలు నాటడం వంటి చర్యల వల్ల గిరిజనులు తీవ్రంగా నష్టపోతారని పేర్కొన్నారు. అయితే, కొత్తగా అటవీ భూములు ఆక్రమణకు గురికాకుండా అటవీశాఖ తీసుకునే ప్రతి చర్యకు తాము పూర్తిస్థాయిలో సహకరిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అడవుల సంరక్షణ ఎంత ముఖ్యమో, పేదవాడి కడుపు నిండడం కూడా అంతే ముఖ్యమని గుర్తుచేశారు. గిరిజన ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, తాగునీటి పథకాలు, గ్రామీణ రహదారుల వంటి అభివృద్ధి పనులకు అటవీశాఖ అడ్డంకులు సృష్టించకుండా సహకరించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం ఫారెస్ట్ క్లియరెన్స్ వేగంగా ఇవ్వాలన్నారు. అటవీ సంరక్షణ, గిరిజనుల సంక్షేమం సమతుల్యంగా సాగాలని ఆయన ఆకాంక్షి ంచారు. సమావేశంలో ఎఫ్ డి వో బాబు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, రాష్ట్ర రైతు సంఘం నాయకులు ముత్యాల విశ్వనాథం, సిపిఐ మండల కార్యదర్శి దీటి లక్షీ ్మపతి, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్‌లో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం మార్చి 8,ప్రభాతవార్త :** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య మహిళా ఉపాధ్యాయులతో కలిసి కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విద్యార్థులు రోల్ ఆఫ్ ఉమెన్ అనే అంశంపై ఉపన్యాస పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య మాట్లాడుతూ ఆకాశంలో సగభాగంగా ఉన్న మహిళలు రాజకీయ, సామాజిక, ఆర్థిక శక్తిగా ఎదగాలని కోరారు. మహిళల ప్రాధాన్యతను తెలియజేసేందుకు తమ పాఠశాలలో పోటీలు నిర్వహించి బహుమతులు అందించామని తెలిపారు. మహిళలు అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షి ంచారు.


ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## టిఎన్జీవోస్ ఆధ్వర్యంలో వైభవంగా ఉమెన్స్ డే వేడుకలు

**ఖమ్మం మార్చి 8, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు తెలంగాణ ఎన్జీవోస్ ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి పొంగులేటి మాధురి స్థానిక కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల,టీజీఈజెఎసి రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదేన శ్రీనివాస్ ట్రెజరర్ వలపు వెంకన్న,రాష్ట్ర కార్యదర్శి జైపాల్, యర్రా రమేష్ శ్రీకాంత్ మహిళా విభాగం నాయకులు లలిత కుమారి, రాధికా రెడ్డి, విజయ, మృదుల,సుబ్బమ్మ లావణ్య, శ్రావణి, పద్మ, రాంబాయి సంఘం ముఖ్య నేతలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సమాజ అభివృద్ధిలో



పరిపాలనలో మహిళా ఉద్యోగులు పోషిస్తున్న కీలక పాత్రను ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా ఉద్యోగులను సంఘం నేతలు ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ నీరజ మాట్లాడుతూ.. మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని, పని ప్రదేశాల్లో వారికి మరింత భద్రత సౌకర్యాలు కల్పించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని హామీ ఇచ్చారు.

## మహిళలకు సమాన హక్కులు, సమాన న్యాయం ప్రతిచోట ఉండాలి




**ఖమ్మం, మార్చి 08, ప్రభాతవార్త:** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు టీజీవో భవన్ నందు ఆదివారంఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు, టీజీఈజెఎసి సెక్రటరీ జనరల్, స్థానిక కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ కార్యక్రమానికి పి సుధారాణి టిజిఓ మహిళా కార్యదర్శి అధ్యక్షత వహించి, కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, ఈ ఏడాది ఐక్యరాజ్యసమితి ప్రకటించిన హక్కులు, న్యాయం, కార్యాచరణ, అందరు మహిళలు, బాలికల కోసం అనే థీమ్‌తో పాటు, అంతర్జాతీయంగా "గివ్ టు గెయిన్" అనే ప్రచారంతో మహిళా సాధికారతకు కొత్త అర్థాన్ని ఇవ్వాలన్నారు. ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ, కేవలం వేడుకలు జరుపుకోవడమే కాకుండా, మహిళలకు సమాన వేతనం, విద్య మరియు రక్షణ కల్పించడమే ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశమని, మహిళలు ఆర్థికంగా స్థిరపడినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని వివరించారు.స్థానిక కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల మాట్లాడుతూ,నేటి మహిళా దినోత్సవం కేవలం ఒక రోజు కార్యక్రమం కాకుండా, ప్రతి మహిళా తన హక్కుల కోసం, న్యాయం కోసం నిరంతరం పోరాడే స్ఫూర్తినిచ్చే రోజు మహిళా దినోత్సవం అభిప్రాయపడ్డారు. జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని కార్యాలయాలలో కూడా మహిళలకు సమానా హక్కులు కల్పించాలని జిల్లాలో మహిళలు అన్ని రంగాలలో సగభాగాన్ని కలిగి ఉన్నారని అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో మహిళా అధికారులకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. మహిళా దినోత్సవ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం శ్రీ సత్య సాయి మహిళ వృద్ధాశ్రయంలో మహిళలకు పండ్ల పంపిణీ నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఏలూరి శ్రీనివాసరావుతో నిర్వహించటం జరిగింది. భోజనం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో అధిక సంఖ్యలో మహిళా అధికారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీజీవో జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు, కార్యదర్శి మోదుగు వేలాద్రి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేషు ప్రసాద్, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి. విజయ్ కుమార్, కోశాధికారి సూరంపల్లి రాంబాబు, టీజీవో మహిళ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎన్. విజయ కుమారి, ప్రిన్సిపల్స్ అసోసియేషన్ నవీన జ్యోతి, మహిళ గెజిటెడ్ అధికారులు డాక్టర్ పి. అనిత, డాక్టర్ డి. సుజాత, లెక్చరర్ సంఘం అధ్యక్షురాలు ప్రమీల, చంద్రకళ, రాధా, లలిత, అగ్రికల్చర్ ఆఫీసర్స్ అరుణకుమారి, అరుణ జ్యోతి, తార, ట్రెజరీ గెజిటెడ్ అధికారులు మంజుల, శారద, లావణ్య, రమ, నిర్మల, సాజిద, కవిత, వి. రమ, లలిత, విజయలక్ష్మి, షహీన్, నాగమణి, శిరీష, నాలుగో తరగతి జిల్లా అధ్యక్షులు బిక్కు నాయక్, డ్రైవర్ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పి. పుల్లయ్య, మున్సిపల్ సంఘ అధ్యక్షులు సుధాకర్, భాస్కర్ మోదుగు వెంకటేశ్వర్లు, మల్లయ్య, కృష్ణార్జునరావ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా పోలీస్ కానిస్టేబుళ్లను సత్కరించిన అడిషనల్ డీసీపీ

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:** సమాజ భద్రత, చట్ట పరిరక్షణలో మహిళా పోలీసుల పాత్ర అభినందనీయమని అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్ లోని మహిళా పోలీస్ కానిస్టేబుల్స్,అధికారుల సేవలను గుర్తించి, వారి ధైర్యసాహసాలను ప్రశంసిస్తూ.. శాలువాలు, జ్ఞాపికలతో అడిషనల్ డీసీపీ ఘనంగా సత్కరించారు. పోలీస్ శాఖలో మహిళల భాగస్వామ్యాన్ని, వారి అంకితభావాన్ని ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. పోలీస్ శాఖలో మహిళా సిబ్బంది సేవలు అద్భుతంగా ఉన్నాయని, అన్ని కేసుల్లో సమయస్ఫూర్తిని ప్రదర్శిస్తూ.. ఫ్యామిలీ కౌన్సెలింగ్ చేసి భార్యాభర్తలను ఒక్కటి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, ఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు.



## జాతీయస్థాయి సీఏ ఫలితాలలో స్పందన ప్రభంజనం

**ఖమ్మం విద్యా విభాగం, మార్చి 8, ప్రభాతవార్త:**



జాతీయస్థాయిలో ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా సంస్థ ఆదివారం ప్రకటించిన సి ఎ ఫౌండేషన్ వార్షిక పరీక్ష ఫలితాలలో ఖమ్మం నగరానికి చెందిన తీర్దాల స్పందన 400 మార్కుల గాను 304 మార్కులు సాధించి డిస్టెన్స్ లో అత్యుత్తమ ఫలితాలను సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం తీర్థాల స్పందన సి ఎ ఇంటర్లో ప్రవేశం పొందారు. ఖమ్మం రెజోనెన్స్ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించి గుంటూరులోని మాస్టర్ మైండ్స్ సి ఏ కళాశాలలో సి ఎ ఫౌండేషన్ పూర్తిచేసి సి ఎ ఇంటర్ చదువుతున్నారు. ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా నిర్వహించిన సీఎంఏ ఫలితాలలో 304 మార్కులు సాధించి డిస్టెన్షన్ లో ఉత్తీర్ణత పొందారు. సిఏ ఫౌండేషన్ లో , సీఎంఏలో డిస్టెన్స్ లో ఉత్తీర్ణత సాధించిన తీర్దాల స్పందనను నాయనమ్మ భారతీ లక్ష్మి ్మ, పేరెంట్స్ తీర్దాల శివాజీ, కవిత, బంధుమిత్రులు , మాస్టర్ మైండ్స్ కళాశాల మేనేజ్మెంట్, అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.

## బేతాళపాడులో వైభవంగా దేవతా విగ్రహాల ప్రతిష్ట

**- ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 8:**



మండల పరిధిలోని బేతాళపాడు గ్రామ పంచాయతీ గొల్లగూడెం గ్రామంలో వీరభద్రస్వామి, భద్రకాళి దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమం ఆదివారం అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా జరిగింది. నూతనంగా నిర్మించిన ఆలయంతో పాటు దేవతామూర్తుల విగ్రహాలను ప్రతిష్టించటంతో గ్రామంతో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లి దేవత విగ్రహాన్ని కూడా ప్రతిష్టించారు. ప్రత్యేక హోమ పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి, పలు పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు దేవతా విగ్రహాల ప్రతిష్టా మహోత్సవ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## ముత్తయ్య మృతదేహానికి నివాళులు అర్పించిన బ్రహ్మన్న

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 08:**
అశ్వాపురం మండల పరిధిలో గల మల్లెలమడుగు గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీ కి చెందిన కొల్లు ముత్తయ్య ఆదివారం తెల్లవారుజామున మృతి చెందడంతో ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, డిసిసిబి మాజీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మన్న.ఆయనతోపాటు మాజీ ఎంపీటీసీ కమటం నరేష్ మరియు మాజీ వార్డు నెంబర్ గొద్దుగొర్ల వెంకటేశ్వర్లు సిపిఎం నాయకులు బొద్దు రాములు తదితరులు పాల్గొన్నారు.



## మణికంఠ చెరకురసం స్టాల్‌ను ప్రారంభించిన సర్పంచ్ మర్రి సంధ్య

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 08;**
మొండికుంట రాజీవ్ సెంటర్ నందు బైక్ మెకానిక్ చల్లంగి రాము మాతృమూర్తి చల్లంగి మంగమ్మ నూతనంగా ఏర్పాటు చేసిన మణికంఠ చెరకు రసం స్టాల్ ను ఆదివారం మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు మంగమ్మకు చెందిన చెరకు రసం స్టాల్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, స్వయం ఉపాధి అనేది ఆర్థికంగా మహిళలకు వెన్నుదన్నుగా ఉంటుందని, ఉపాధి కూడా దొరకుతుందని, ఇంత చక్కటి అవకాశాన్ని స్వతహాగా చెరకు రసం స్టాల్ ను ఏర్పాటు చేసుకున్న ఈ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని, మంగమ్మ స్ఫూర్తి మరెందరో మహిళలకు ఆదర్శం కావాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రామగిరి శశిరేఖ, గ్రామ పెద్దలు పంపన మధు, తాటిపాముల ఐలయ్య,రామగిరి భాస్కర్, పసుల లింగయ్య, దారపు శ్రీను, పాయం ఎర్రయ్య, మేడిపల్లి రాజేష్, నగునూరి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## జల్ జీవన్ మిషన్ - జల మహోత్సవ వేడుకలు

**అశ్వాపురం,ప్రభాతవార్త, మార్చి 08;**
మిట్టగూడెం గ్రామపంచాయతీలో సర్పంచ్ జిమ్మి రూప్సీ అధ్యక్షతన జల మిషన్ జల మహోత్సవ వేడుకలు మరియు మహిళా దినోత్సవ కార్యక్రమం వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మిషన్ భగీరథ అధికారులు మాట్లాడుతూ మిషన్ భగీరథ ఇంట్రా విలేజ్ కలెక్షన్లను అధికారికంగా గ్రామ పంచాయతీ కి అప్పజెప్పారు.వచ్చేది వేసవి కాలం దృష్ట్యా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రజలకు త్రాగునీరు విషయంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని పంచాయతీ పాలకవర్గానికి సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ జిల్లా అధికారి తిరుమలేష్ అశ్వాపురం మండలం ఎంపీడీవో ముత్యాలరావు,మిషన్ భగీరథ (గ్రిడ్)అధికారి మహేందర్‌రెడ్డి,మిషన్ భగీరథ( ఇంట్రా )ఏఈ బ్రహ్మదేవ్ ఆర్డబ్ల్యూఎస్ ఎఈ కిషోర్,ఉప సర్పంచ్ శీలం సంజీవరెడ్డి,కార్యదర్శి అనూష,మిషన్ భగీరథ ల్యాబ్ టెక్నీషియన్స్, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## అశ్వాపురంలో డిపిఓ సుధీర్ కుమార్ పర్యటన

**- పలు పంచాయతీలలో డంపింగ్ షెడ్ల పరిశీలన**

**అశ్వాపురం,ప్రభాతవార్త, మార్చి 08;**
అశ్వాపురం మండలంలోని మొండికుంట,అశ్వాపురం, గొందిగూడెం గ్రామపంచాయతీలలోని డంపింగ్ షెడ్లను జిల్లా పంచాయతీ అధికారి సుధీర్ కుమార్ పరిశీలించారు. గ్రామపంచాయతీ పాలకవర్గాలు డంపింగ్ షెడ్లను నిర్వహిస్తున్న తీరును, జరుగుతున్న పనులను అడిగి తెలుసుకున్నారు. డంపింగ్ షెడ్ లోని వ్యర్థాలను పరిశీలించి తడి చెత్త పొడి చెత్త వేరుగా సేకరించి తడి చెత్త ద్వారా వర్మీ కంపోస్టు తయారుచేసి మొక్కలకు ఉపయోగించాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఎంపీడీవో ముత్యాలరావు, సర్పంచులు బానోత్ సదర్ లాల్, మర్రి సంధ్య, తాటి వెంకటలక్ష్మి, ఉప సర్పంచులు తుళ్లూరు ప్రకాష్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు మల్టీపర్పస్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**- పాడె మోసిన నాయకులు**

**అశ్వాపురం,ప్రభాతవార్త, మార్చి 08;**
మల్లెలమడుగు గ్రామంలో బ్యాండ్ విద్వాంసుడు, తన విద్య వల్ల ఎన్నో కుటుంబాలకు ఉపాధి కల్పించిన బ్యాండ్ మేస్త్రి కొల్లు ముత్తయ్య ఆదివారం తెల్లవారుజామున అకాల మరణం చెందడంతో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, సీనియర్ నాయకులు కాసర బాధ శ్రీనివాస్, వారి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలను అందజేశారు. అనంతరం ఆయన అంత్యక్రియలలో పాల్గొని పాడె మోసి ఆయన గ్రామ ప్రజలకు చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాటిపాముల రమేష్, గొద్దు గొర్ల వెంకన్న, చేను శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

**- ఎంపివో వెంకటేశ్వరరావు**

**పినపాక,ప్రభాత వార్త,మార్చి 08:**
మహిళలు అన్ని రంగాలలో రాణించాలని పినపాక ఎంపివో వెంకటేశ్వరరావు అన్నారు.మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామపంచాయతీలో సర్పంచ్ తొలేం స్వప్న ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వరావు పాల్గొని మాట్లాడుతూ మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ మహిళలు సామాజిక,ఆర్థిక, రాజకీయ రంగాలలో రాణించాలని ఆయన కోరారు.ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో మహిళలు అందిస్తున్న సేవలు అమోఘమని తెలియజేశారు. మహిళలు వారి హక్కులను వినియోగించుకోవాలని తెలిపారు.ప్రభుత్వాలు 33 మహిళలకు రిజర్వేషన్ కల్పించడం హర్షనీయమన్నారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ నిట్ట శిరీష, వెంకట్రావుపేట సర్పంచ్ సింధు,వార్డు మెంబర్లు సంధ్యారాణి,బొగ్గం రమణ,నిట్ట సావిత్రి, తులసమ్మ,మహేంద్ర, నరసింహారావు, అంగన్వాడీ టీచర్ సుజాత,ఆశా వర్కర్ నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.






## శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**- పినపాక ఎమ్మెల్యే పాయం ప్రత్యేక పూజలు**

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 08:**



మణుగూరు మండలం సుందరయ్య నగర్‌లో ఆదివారం దశావతార శ్రీకృష్ణ పరమాత్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీకృష్ణ పరమాత్మ ఆశీస్సులు తీసుకున్నారు. ఈ ప్రాంత ప్రజలకు శాంతి, సౌభాగ్యం కలగాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, కరకగూడెం మండల అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్, 14 టైర్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, గుట్ట మల్లారం సర్పంచ్ కారం పూజిత, సమితి సింగారం ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సిరియాల చైతన్య నాయుడు, బొగ్గు ముఠా అధ్యక్షులు నీరుడు రాంబాబు, సాదిని సీతయ్య , అబ్దుల్లా, బానోత్ లక్ష్మణ్ , రామ్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 08:** సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఇల్లందు క్లబ్, బంగ్లాస్ ఏరియా, మణుగూరు నందు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగాఏరియా జీ ఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారని అన్నారు. ఒకప్పుడు భూగర్భ గనుల్లో పని చేయడానికి మహిళలు వెనుకంజ వేసేవారని, కానీ నేడు వారు అధికారులు, కార్మికులుగా సింగరేణి సంస్థలో వివిధ విభాగాలలో సమర్థంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని అన్నారు. మహిళలకు ఉద్యోగావకాశాలు కల్పించడంతో పాటు వృత్తి విద్య, చేతివృత్తులలో శిక్షణలు అందించి ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా సింగరేణి సంస్థ కృషి చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తితో మహిళలు విద్య, ఉద్యోగం, సామాజిక సేవ వంటి అన్ని రంగాలలో మరింత పురోగతి సాధించాలని ఆమె ఆకాంక్షి ంచారు.తొలుత మహిళలకు పలు ఆటల పోటీలు నిర్వహించి ఈ పోటీలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. నిర్వహించిన పోటీలలో విజేతలకు వేదికపై అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వో టూ బి. శ్రీనివాస చారి, డీజీఎం (పర్సనల్) ఎస్ రమేష్, ఐఎన్ టీయూసీ బ్రాంచి సెక్రటరీ శ్రీ అబ్దుల్ రవూఫ్, సీఎంఓఏఐ ఈ. సతీష్ కుమార్, సేవా సమితి సెక్రటరీ షకీరా బేగం, ఇల్లందు లేడీస్ క్లబ్ సెక్రటరీ శ్రీదేవి జాయింట్ సెక్రటరీ హరతి , లేడీస్ క్లబ్ సభ్యులు,సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ డీ వై ఎస్ఈ (సివిల్) ప్రవీణ్, పీకేఓసీ 2 సంక్షేమ అధికారి వంశీ కృష్ణ అసిస్టెంట్స్ స్పోర్ట్స్ సూపర్వైజర్ డి. జాన్ వెస్లీ , డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ యం. నరసింహ రావు , హెచ్ ఎం కళ్యాణి, సారా, సేవా సమితి సభ్యులు, మహిళలు,యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మహిళల ఉపాధిని దెబ్బతీసే వి.బి.జి. రామ్ జి పథకాన్ని వ్యతిరేకించండి

## - చంద్ర అరుణ, పిఓ డబ్ల్యు పూర్వ రాష్ట్ర కార్యదర్శి



**ఇల్లందు అర్బన్, మార్చ్ 8, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా పోరాట దినం మార్చి 8 అంటే దీనికి కొంత ప్రాధాన్యత వుంది. ఒక చారిత్రిక పోరాటాల నేపథ్యం వుంది. కానీ ఇదోక పండుగ కాదు. సన్మానాలు, సంబరాలు చేసుకోవటం అంతకంటే కాదని అన్నారు న్యూయార్క్ నగరంలో పరిశ్రమల్లో పనిచేసే మహిళా కార్మికులు పని గంటల తగ్గింపుకూ, శ్రమదోపిడీకి వ్యతిరేకంగా, వేతనాలు పెరుగుదల కోసం పోరాడి హక్కులు సాధించుకున్న రోజు, హక్కుల సాధన కోసం మహిళలు రక్తతర్పణలు చేసిన రోజు, 1908 మార్చి 8ను ప్రపంచ మహిళల పోరాట దినంగా జరుపుకోవాలని 1910 సరౌము కోపెన్ హెగెన్లో జరిగిన మహాసభలో జర్మనీ కమ్యూనిస్టు పార్టీ నా యకురాలు క్వారా జర్కిన్ ప్రతిపాదించి ఆమోదింప చేశారని అన్నారు. ఇల్లందు ఆదివారం ఉదయం మహిళా కార్మికుల అడ్డా సమావేశాలలో, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పట్టణ కార్యదర్శి పాయం వెంకన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పిఓడబ్ల్యు పూర్వ రాష్ట్ర కార్యదర్శి చంద్ర అరుపాల్గొని మాట్లాడుతూఈనాడు ఒక దేశంలోనే కాదు ప్రపంచ వ్యాపితంగా యుగాలు మారినా, తరాలు మారినా మారనిది మహిళల తలరాతలే, అసమానత్వం, అణచివేత, వివక్ష పురుషాధిక్రృత వంటి సమస్యలు సమసి పోలేదు, మహిళా లోకం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగటమే మార్చి 8 సందర్భంగా మనం కర్తవ్యాన్ని దృఢంగా కొనసాగించటం అని వారన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో కార్మికవర్గం, ప్రజల, మహిళల సమస్యలు మరింతగా పెరిగాయి. వీరి హక్కులపై దాడికి పూనుకుంది. కార్మిక చట్టాలను రద్దు చేసింది. నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి హక్కులను హరించి వేసింది. వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగం, అసంఘటిత రంగం, సంఘటిత రంగాల్లో దాదాపు 50 మంది పనిచేస్తున్నారు. ఉద్యోగ, ఉపాధి భద్రతలేదు. వేతనాల్లో వివక్ష ఎదుర్కొంటున్నారు. సమాన పనికి సమాన వేతన చట్టం వచ్చి దశాబ్దాలు గడిచాయి. సుప్రీం కోర్టు ఆదేశాలిచ్చినా పాలకులు ఖాతరు చేయటం లేదని గత పది సరౌలుగా బీజేపీ, మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల నేపథ్యమే మహాత్మాగాంధీ ఉపాధి హామీ చట్టం పేరు మార్చటం. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష      ్యంగా వి.బి.జీ. రామ్ పథకాన్ని పార్లమెంట్లో ఆమోదించింది. ఉపాధి హామీ చట్టాన్ని ఎందుకు రద్దు చేశామంటే లోపాలున్నాయని పాలకులు సమర్థించుకుంటున్నారని, లోపాలు సరిచేయాలి గానీ రద్దు చేయటం పరిష్కారం కాదని అన్నారు. ఈ చట్టం 2005లో వచ్చింది. ఈచట్టం ద్వారా ఉపాధి లేని పేదలకూ, వృద్ధులకూ, వికలాంగులకూ, నైపుణ్యం లేని వారికి పని హక్కును కల్పించింది. ఉపాధి కూలీలుగా పనిచేస్తున్న వారిలో 60 మంది మహిళలే వున్నారు. ఈ చట్టం ద్వారా పని కల్పించమని డిమాండ్ చేసే హక్కు ప్రజలకు వచ్చింది. అంతేగాకుండా ఇందులో పనిచేసే మహిళా కూలీ లకు సమాన పనికి సమాన వేతన చట్టం అమలవుతుంది. ఉపాధి కోసం ఇతర చోట్లకు పోకుండా స్థానికంగా పనిచేసే అవకాశం వుంది. పని కల్పించక పోతే భృతి కల్పించమనే హక్కు వుందని ఉపాధి దొరకటం వల్ల పేదరికంలో వున్న వారికి వచ్చే ఆదాయం కుటుంబ అవసరాలకు కొంత ఉపయోగపడుతోంది. ఇటువంటి చట్టాన్ని రద్దు చేయటమంటే ప్రజల ప్రాథమిక హక్కుపై దాడి చేయటమే, మోడీ ప్రభుత్వం 2025 డిసెంబర్లో తెచ్చిన వి.బి.జి. రామ్జీ పథకం ద్వారా 125 రోజులు పని కల్పిస్తున్నామని తెగ చెప్పుకుంటోంది. అదే సమయంలో వ్యవసాయ సీజన్లో 60 రోజులు మినహాయించడం వలన ఆ సమయంలో కూలీలకు డిమాండ్ తగ్గి తక్కువ వేతనాలకు పనిచేయాల్సిన స్థితి ఏర్పడుతుంది.. ఈ పథకం ద్వారా పని కల్పించమని డిమాండ్ చేసే హక్కు హరించబడుతోంది. కేంద్ర ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ వరకే పనులు చేయాల్సి వస్తున్నది. పనులకు తగ్గ బడ్జెట్ అడిగే అవకాశం, అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేదు. పనులు కూడా కేంద్రమే నిర్ణయిస్తుంది. ఫలితంగా ఉపాధి పనులు కుదించటానికి దారి తీస్తుంది. మహిళలు ఉపాధి కోల్పోతారు. కేంద్ర బడ్జెట్లో దాదాపు 15 రెండు తెలుగు రాష్ట్రాల్లోనే ఖర్చవుతుంది. 202425 ఆర్థిక సరౌలో ఉపాధి హామీ చట్టం కోసం సుమారు 2,500 కోట్లు ఖర్చయితే ఇందులో రాష్ట్రాల వాటా 1200 కోట్లు మాత్రమేనని వారు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, రమణ దుర్గ అరుణ, కోటేశ్వరి నాంచారి యశోద ఉమా సంధ్య ఎల్లా బాయి బండారు లక్షి   ్మ వరలక్షి   ్మ చంద్రకళ మీనా గౌతమి రాజేశ్వరి కే పద్మ జోష్న కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# సబ్ డివిజన్ పరిధిలోని మహిళా సిబ్బందికి ఘన సన్మానం

**ఇల్లందు, మార్చి 8, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఇల్లందు పోలీస్ స్టేషన్ ఆవరణలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇల్లందు డీఎస్పీ యు. వెంకన్న బాబు సబ్ డివిజన్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీస్ సిబ్బందిని శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.





## - పురుషులతో సమానంగా మహిళల పాత్ర

ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. నేటి సమాజంలో మహిళలు పురుషులతో పోటీ పడుతూ అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలుస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా పోలీస్ వంటి కఠినమైన వృత్తిలో మహిళలు తమ బాధ్యతలను అత్యంత సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళల భాగస్వామ్యం పెరగడం వల్ల సమాజంలో సానుకూల మార్పులు వస్తున్నాయని, ప్రతి ఒక్కరూ ఉన్నత ఆశయాలతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు, టేకులపల్లి, గుండాల సీఐలు తాటిపాముల సురేష్, బత్తుల సత్యనారాయణ, తిరుపతి ఎస్ ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఆవరణలో సేవలాల్ జయంతి వేడుకలో -హాథిరాం నాయక్

**టేకులపల్లి మార్చి 8 ప్రభాతవార్త:** గిరిజన బంజారాల అరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు ఆధ్వర్యంలో లంబాడ జాతి బిడ్డలు సమక్షంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ బాషా, కొత్తగూడెం మేయర్ మూడు గణేష్ నాయక్, డిప్యూటీ మేయర్ లలిత లంబాడ జాతి బిడ్డలు జాతి బిడ్డలు ఉపాధ్యాయ నాయకులు ఇస్లావత్ లక్ష ్మణ్ నాయక్, హాథిరాం నాయక్, సాధువులు శంకర్, బొజ్జ నాయక్, రాములు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# తడి చెత్త పొడిచెత్తపై అవగాహన సదస్సు

**ఇల్లందు అర్బన్, మార్చ్ 8, ప్రభాతవార్త :**



ప్రజా పాలన ప్రగతి 99 రోజుల కార్యచరణలలో భాగంగా 22వ వార్డు నందు తడి చెత్త పొడి చెత్త పై మున్సిపల్ కమిషనర్ గణేష్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతిరోజు ఉదయం తడి పొడి చెత్తలను వేరు చేసి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు అందజేయాలని బయట ప్రదేశాలలో చెత్తను వేయరాదని సూచించారు. 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్ గతంలో ఇచ్చిన తడి పొడి చెత్త డబ్బాలు పాడైనవని, 22వ వార్డుకు 1500 నూతన తడి పొడి చెత్త డబ్బాలను అందించాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ రజిని, జవాను కళ్యాణ్, వర్క్ ఇన్స్పెక్టర్ కృష్ణ, ప్రవీణ్, ఆర్. పి. దొరపల్లి మమత, వార్డు ప్రజలు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# సివిల్స్‌లో 'బంజారా కెరటం'

## - 178వ ర్యాంకుతో బానోత్ లక్ష్మి రచన ఘనత
## - అపజయాలను మెట్లుగా మలిచిన పట్టుదల
## - నాలుగో ప్రయత్నంలో ఐఏఎస్ లక్ష్యాన్ని సాధించిన బంజారా బిడ్డ
## - "పుట్టుక పరిస్థితులను నిర్ధయిస్తుంది.. కానీ పట్టుదల భవిష్యత్తులను నిర్మిస్తుంది"

**ఇల్లందు, మార్చి 08, ప్రభాతవార్త:**



కృషి, పట్టుదల ఉంటే ఆకాశమే హద్దుగా రాణించవచ్చని నిరూపించింది ఇల్లందు మట్టి బిడ్డ బానోత్ లక్షి   ్మ రచన. తాజాగా విడుదలైన సివిల్ సర్వీసెస్ ఫలితాల్లో ఆమె జాతీయ స్థాయిలో 178వ ర్యాంకు సాధించి బంజారా జాతికి గర్వకారణంగా నిలిచింది. ఇల్లందు పేరును దేశ రాజధాని వరకు వినిపిస్తూ కీర్తి పతాకాన్ని ఎగురవేసింది. వరుసగా మూడు సార్లు విఫలమైనా ఏమాత్రం వెనుకడుగు వేయకుండా నాలుగవ ప్రయత్నంలో విజయం సాధించి యువతకు ఆదర్శంగా నిలిచింది.

## - విద్యాభ్యాసంలో ప్రతిభా పతాకం

హైదరాబాద్‌లో జన్మించిన లక్షి   ్మ రచన తన ప్రాథమిక విద్యను ఇల్లందులోని మార్గదర్శిని పాఠశాలలో (నర్సరీ, ఎల్‌కేజీ) అభ్యసించింది. అనంతరం హైదరాబాద్ కూకట్‌పల్లిలోని శ్రీ చైతన్య పాఠశాలలో 10వ తరగతి వరకు చదివి స్కూల్ టాపర్‌గా నిలిచింది. ఇంటర్మీడియట్‌లోనూ అత్యుత్తమ మార్కులు సాధించి కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఎన్‌టీఎస్‌ఈ స్కాలర్‌షిప్ పొందింది. ఆ తర్వాత ఐఐటీ ఇండోర్ లో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి తన ప్రతిభను చాటుకుంది.

## - ఓటమి నుంచి గెలుపు వైపు..

సివిల్స్ సాధించాలనే సంకల్పంతో ఆమె వరుసగా మూడు సార్లు ఇంటర్వ్యూ వరకు చేరినా స్వల్ప మార్కులతో ర్యాంకు చేజారింది. అయినప్పటికీ లక్ష్యాన్ని వదలకుండా కృషి కొనసాగించింది. ఈ క్రమంలో రెండు నెలల క్రితం స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎస్‌ఏఐ)లో అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఎంపికై ప్రస్తుతం లుధియానాలో శిక్షణ పొందుతుంది. అయితే తన ఐఏఎస్ కలను మాత్రం వదలకుండా నాలుగవ ప్రయత్నంలో 178వ ర్యాంకు సాధించి విజయాన్ని అందుకుంది.

## - మూడు తరాల కష్టం

లక్షి   ్మ రచన విజయం వెనుక మూడు తరాల కష్టం, క్రమశిక్షణ దాగి ఉన్నాయి. ఆమె తాత భద్రం సాధారణ దర్జీగా 50 ఏళ్ల క్రితం టేకులపల్లి నుంచి ఇల్లందుకు వలస వచ్చి జగదాంబ సెంటర్ వద్ద అద్దె ఇంట్లో ఉంటూ పిల్లలను చదివించారు. తండ్రి వెంకటరమణ ప్రముఖ ఐటీ సంస్థ విప్రోలో సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తుండగా, తల్లి తులసమ్మ ఈఎస్ఐ ఆస్పత్రిలో గైనకాలజిస్ట్‌గా సేవలందిస్తున్నారు. చెల్లి మేఘన బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తోంది. బాబాయి సతీష్ కొండగట్టు జేఎన్‌టీయూలో అసిస్టెంట్ ప్రొఫెసర్ కాగా, అత్త వేణు కుమారి హైదరాబాద్‌లో డెర్మటాలజిస్ట్‌గా ఉన్నారు.

## - బంజారా జాతికి గర్వకారణం

సాధారణ టైలర్ కుటుంబం నుంచి ప్రారంభమైన ఈ కుటుంబ ప్రయాణం నేడు ఉన్నత స్థాయికి చేరుకుంది. ఇప్పుడు అదే కుటుంబంలో



బంజారా జాతికి చెందిన యువతి సివిల్స్‌లో ర్యాంకు సాధించడం ఇల్లందు ప్రాంతంలో పండుగ వాతావరణాన్ని సృష్టించింది. పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు లక్ష్మి రచనను అభినందిస్తూ ఆమె విజయాన్ని బంజారా సమాజానికి గర్వకారణంగా అభివర్ణిస్తున్నారు.

## పారిశుద్ధ్య మహిళా కార్మికులకు చీరలు పంపిణీ

దమ్మపేట, మార్చి 8 ప్రభాతవార్త

మండలంలోని దమ్మపేట, మందలపల్లి గ్రామ పంచాయతీ పారిశుధ్య



మహిళా కార్మికులకు ఆదివారం చీరలు పంపిణీ చేశారు. సత్తుపల్లి కి చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ ప్రమీల మహిళా దినోత్సవం సందర్భంగా పారిశుద్ధ్య మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం ఇదే రోజున కార్మిలకులకు చీరలను పంపిణీ చేస్తున్నానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పగడాల రమాదేవి, బజ్జూరి శ్రీనివాసరావు, పగడాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి ఎమ్మెల్యే జారె

అశ్వరావుపేట రూరల్ , మార్చ్ 8 ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్త సాధించాలని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని అనంతారం గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల, పెద్దవాగు ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల విద్యా సామర్థం వసతి



సదుపాయాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. త్వరలో జరగనున్న పదవ తరగతి పరీక్షలు దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత దృష్టి పెట్టి ప్రత్యేకంగా బలహీనంగా ఉన్న విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహించి ఉత్తీర్ణత శాతాన్ని పెంచేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. గిరిజన ప్రాంతాల విద్యార్థులు కూడా ఉన్నత విద్యను సాధించి మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని ప్రభుత్వం విద్యార్థుల అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తుందని పేర్కొన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నో పోరాటాల ఫలితమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం.

అశ్వరావుపేట అర్బన్ మార్చి 8 ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంటే పేరంటం కాదని ఎన్నో పోరాటాల వారసత్వమని సీఐటీయూ మండల కమిటీ సభ్యురాలు కే.భారతి అన్నారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయం సుందరయ్య భవన్ లో ఆదివారం క్రిష్ణ వేణి అధ్యక్షతన అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ నేడు మహిళలు అనుభవిస్తున్న హక్కులు ఆనాటి సోషలిస్ట్,కమ్యూనిస్టు మహిళల పోరాటాల ఫలితమే నని అన్నారు. అనంతరం రైతు సంఘం రాష్ట్ర నాయకులు కే.పుల్లయ్య మాట్లాడుతూ వేతన బానిసత్వానికి వ్యతిరేకంగా జరిగే ఉద్యమంలో శివంగులై దూకేలా చేసిన పాత్ర మార్చి 8 కి దారితీసిందని వివరించారు. నాడు మహిళలు అధిక పని గంటలకు వ్యతిరేకంగా కనీస వేతనాలు కావాలని తమ మానప్రాణాలకు రక్షణ కోసం ప్రాణాలు అర్పించారని ఆ పోరాటాల ఫలితంగానే మహిళలకు ఓటు హక్కు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగ, ఉపాధి,ఉద్యోగ భద్రత వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు చిరంజీవి ప్రజాసంఘాల నాయకులు మురహరి రఘు,మడిపల్లి వెంకటేశ్వరరావు,రాఘవ వెంకాయమ్మ, పావని,భూదెమ్మ నాగలక్షి ్మ,మంగ తదితరులు పాల్గొన్నారు.



## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

,దమ్మపేట, మార్చి 8 ప్రమాదవార్త

లయన్స్ క్లబ్ ఆఫ్ దమ్మపేట వారి ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



హానరబుల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ భవాని రాణి ని, మహిళ అడ్వకేట్స్ ని, గవర్నమెంట్ డాక్టర్ మోనిక , జూనియర్ కాలేజ్ లెక్చరర్ భోగి సమ్మక్క, కోర్టు నందు పనిచేస్తున్న మహిళా సిబ్బందిని, దమ్మపేట వార్డు సభ్యులను, లయన్స్ క్లబ్ ఆఫ్ దమ్మపేట మహిళా సభ్యులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు అంకత ఉమామహేశ్వరరావు, లయన్స్ క్లబ్ సెక్రటరీ రాసూరి వేణుగోపాలరావు, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ ధార యుగంధర్, లయన్స్ క్లబ్ సభ్యులు కక్కిరాల వెంకటేశ్వరావు, పసుమర్తి రామభద్రరావు, దారా శ్రీనివాసరావు, లయన్స్ క్లబ్ సభ్యులు, లయన్స్ క్లబ్ మహిళాలు పాల్గొన్నారు.

## బాలికల ఆరోగ్య రక్షణకు ముందడుగు - ఎమ్మెల్యే జారె

అశ్వారావుపేట రూరల్ మార్చ్ 8 ప్రభాతవార్త

బాలికల ఆరోగ్య పరిరక్షణను లక్ష ్యంగా పెట్టుకుని నిర్వహిస్తున్న హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ సభ్యులు జారె ఆదినారాయణ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళలు బాలికల ఆరోగ్య రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. భవిష్యత్తులో మహిళలను తీవ్రంగా ప్రభావితం చేసే గర్భాశయ క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధుల నుంచి రక్షణ కల్పించడం ఈ 187 వ్యాక్సిన్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు.

దేశంలో మహిళల్లో ఎక్కువగా కనిపించే గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడానికి ముందస్తు జాగ్రత్తగా ఈ వ్యాక్సిన్ ఎంతో ఉపయోగకరమని వైద్య నిపుణులు సూచిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. 14 సంవత్సరాలు పూర్తై 15 సంవత్సరాలలోపు ఉన్న ప్రతి బాలిక తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, తదితరులు పాల్గొన్నారు






## గుడ్ న్యూస్ చర్చి కుమార్ ఆధ్వర్యంలో పాదయాత్ర

అశ్వరావుపేట అర్బన్ మార్చ్ 8 ప్రభాతవార్త

స్థానిక అపోస్తుల రాగ్ని దేవాలయం (గుడ్ న్యూ స్కూల్ చర్చి) ఫాదర్ టోనీ ప్రసన్న ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్ర



అశ్వరావుపేట అపోస్తుల రాగ్ని దేవాలయం నుండి అల్లిపల్లి మేరీ మాత దేవాలయం వరకు నిర్వహించారు. భక్తులు అశ్వారావుపేట టౌన్ ,నెహ్రూ నగర్, పాత పేరాయి గూడెం, అనంతారం, అచ్యుతాపురం గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తిశ్రద్ధలతో పాల్గొని పాదయాత్ర నిర్వహించారు. అనంతరం అల్లిపల్లిలో దివ్య బలి పూజ నిర్వహించారు ఈ యొక్క పాదయాత్రలో భక్తులందరూ కూడా ఉపవాసాలతో భక్తిశ్రద్ధలతో గీతాలు ఆలపిస్తూ జపమాలలు చెబుతూ పాల్గొన్నారు .

## జలగంని కలిసిన దమ్మపేట మాజీ ఉపసర్పంచ్

దమ్మపేట మార్చి 8 ప్రభాతవార్త

మండల పరిధిలోని బుగ్గపాడు గ్రామంలోని శీను బాబు నివాసంలో కొత్తగూడెం మాజీ శాసనసభ్యులు జలగం వెంకటరావుని దమ్మపేట మాజీ సర్పంచ్ చిన్న శెట్టి సత్యనారాయణ ఆదివారం మర్యాదపూర్వకంగా



కలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై మాట్లాడారు. జలగమును కలిసిన వారిలో పొందేటి వెంకటేశ్వరరావు, పందేటి కృష్ణ, దేవయ్య తదితరులు ఉన్నారు

## స్వచ్ఛ పంచాయితీగా బర్లగూడెం ను నిలపటమే లక్ష్యం

### సర్పంచ్ మాలోత్ కిషన్, ఉప సర్పంచ్ మూడు శ్రీను

కామేపల్లి, మార్చి 8 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం బర్లగూడెం పంచాయతీని స్వచ్ఛ పంచాయతీగా తీర్చిదిద్దటమే లక్ష ్యంగా కృషి చేస్తున్నట్లు ఆ పంచాయతీ సర్పంచ్ మాలోత్ కిషన్,ఉపసర్పంచ్ మూడు శ్రీను స్పష్టం చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా ఆదివారం బర్లగూడెంలో స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ రహదారులనుఊడ్చి శుభ్రపరిచారు. పారిశుద్ధ్య కార్యక్రమాలను కూడా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్య క్రమంలో పంచాయతీ పాలక వర్గ సభ్యు లు,గ్రామ పెద్దలు,నాయకులు పాల్గొన్నారు.

## లక్ష్యం కూలింది....
## ప్రమాదం పొంచింది..?

### అదుపు తప్పితే గల్లంతే ...?
### ఆనంతారంలో కూలిన బబ్బందం వాగు బ్రిడ్జి..
### మూడేళ్లు దాటినా నిర్మాణానికి కోని దుస్థితి ...
### అడ్రెస్స్ లేని ఆర్ అండ్ బి అధికారులు ..!
### నరకం చూస్తున్న ప్రయాణికులు..

*కొణిజర్ల మార్చి 08 ప్రభాత వార్త :*

మెరుగైన ప్రజా రవాణాకోసం ప్రభుత్వం లక్షలు వెచ్చించి రహదారులు, బ్రిడ్జిల నిర్మాణానికి బాటలు వేస్తున్నా.. కానీ వాటిని పర్యవేక్షి ంచే కొందరు ఆర్ అండ్ బి అధికారుల్లో పేరుకుపోయిన నిరక్ష ్యంతో వ్యవహరిస్తూ ఉండడంతో సామర్థ్యానికి మించి వాహనం రాకపోకలు సాగించడంతో .. ఆ రోడ్డులో ఉన్న బ్రిడ్జిలు పాడైపోయి, శిథిలావస్థకు చేరుకొని కూలడంతో ప్రభుత్వ లక్ష ్యం కూలినట్లుంది.. కొణిజర్ల మండల పరిధిలో తనికెళ్ళ తాటిపూడి రహదారి మార్గంలో గల పెద్దగోపతి పంచాయతీలో అంతర్భాగంగా ఉన్న ఆనంతారం గ్రామ పరిధిలో ఉన్న బబ్బందం వాగు బ్రిడ్జి కొంత భాగం నెర్రలు పడి కూలి ప్రమాదకరంగా మారడంతో.. ఆ తదుపరి ఆర్ అండ్ బి అధికారులు స్పందించి దాన్ని కొంత బాగాన్ని పూర్తిస్థాయిలో కూల్చి తాత్కాలికంగా మట్టితో పూడ్చి చేతులు దులుపుకున్నారు .అప్పటి నుండి నేటికి మూడేళ్లు దాటినా సంబంధిత ఆర్



అండ్ బి అధికారులు ఆ వైపు కన్నెత్తి చూసి పట్టించుకున్న పాపాన పోకపోవడంతో.. ఆ కూలిన బ్రిడ్జి పరిసరాల గుంతలమయమై ప్రమాదానికి పొంచిఉన్న దుస్థితి దాపరించింది. ఈ రహదారి మీదుగా మదిర వైపు నుండి ఖమ్మం వరకూ నిత్యం వందల సంఖ్యలో ప్రజలు ప్రయాణం సాగిస్తుండడంతో మార్గ మద్యంలో బ్రిడ్జి దగ్గరికి వచ్చే సరికి ప్రాణాలు అరి చేతిలో పెట్టుకొని దాటవలసి వస్తుందని, ఏ కాస్త అదుపుతప్పినా వాగులో పడి ప్రాణాలు కోల్పోవడం తథ్యమని, రాత్రి సమయంలోనైతే ఎదురుగా వచ్చే వాహనాల లైట్ ఫోకస్కి గుంతలు కనపడపోవడంతో అందులో పడి ప్రాణాలు కోల్పోయి, గల్లంతయ్యే దురదృష్ట పరిస్థితి ఉందని, గతంలో ఈ ప్రదేశం పలు ప్రమాదాలు చోటు చేసుకొని ఆసుపత్రి పాలైన ఘటనలు లేకపోలేదని, ప్రయాణికులు వాపోతూ.. ప్రాణాలు పోయేదాకా ఆర్ అండ్ బి అధికారులు నిరక్ష్యాన్ని వీడరాని, వెంటనే సంబంధిత ఆర్ అండ్ బి ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రయాణికులకు మెరుగైన ప్రయాణ సౌకర్యాన్ని కల్పించి, ప్రాణాలు కాపాడాలని వాహనదారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు ముక్త కంఠంతో కోరుతున్నారు. నూతన బ్రిడ్జికి ప్రపోజల్ పంపినం ..ఏఈ ఇట్టి విషయమై స్థానిక మండల ఆర్ అండ్ బి ఏఈ వసుంధర ని వివరణ కోరగా.. అంతా వాస్తవమే..బ్రిడ్జి క్రాకిచ్చి, ఊగుతుందడంతో ప్రమాదాలు జరుగుతాయనే అనుమానంతో ముందస్తుగానే కూల్చి మట్టి పోయడం జరిగిందని . నూతన బ్రిడ్జి నిర్మాణానికి ఉన్నతాధికారులకు ప్రపోజల్ పంపడం జరిగింది, సాంక్షన్ లిస్టులో కూడా ఉందని, అనుమతులు రాగానే నిర్మాణం చేపడతామని తెలపడం జరిగింది.

## ముచ్చర్ల వసతిగృహంలో ఘనంగా వార్షికోత్సవం

### ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు
### విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలి
### ఉత్తమ ఫలితాలను సాధించి ఆదర్శంగా నిలవాలి
### సర్పంచ్ లూసీ, సంక్షేమ అధికారి జంగం వేణు పిలుపు

*కామేపల్లి, మార్చి 8 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల ప్రభుత్వ షెడ్యూల్ కులాల బాలుర వసతి గృహం లో హాస్టల్ వార్షికోత్సవం ను ఆదివారం ఘనంగా నిర్వహించారు. వసతి గృహ సంక్షేమ అధికారి జంగం వేణు సారధ్యం లో




పండుగ వాతావరణం లో నిర్వహిం చారు. విద్యార్థులు ఉత్సాహంతో ఆటలు, పాటలు, నృత్యాలతో అందరినీ ఆకట్టుకు న్నారు. సర్పంచ్ జాటోత్ జాయ్ లూసి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిం చారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉ న్నత లక్ష్యాలను సాధించాలని కోరారు. అనంతరం ప్రభుత్వం పదో తరగతి విద్యా ర్థుల పరీక్షల కోసం అందించిన పరీక్ష ప్యాడ్, జ్యామెట్రీ బాక్స్, స్కేలు, ఎరేజర్, పెన్సిల్, పెన్లు వంటి పరీక్షా సామగ్రిని సర్పంచ్ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులతో పాటు హా స్టల్ సిబ్బంది కూడా పాల్గొని ఈ కార్యక్ర మాన్ని విజయవంతం చేశారు.

## కొమ్మినేపల్లిలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

### మహిళలను సన్మానించిన సర్పంచ్ దారావత్ అనురాధ

*కామేపల్లి, మార్చి 8 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఆదివారం సర్పంచ్ దారావత్ అనురాధ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకల ప్రాధాన్యతను మహిళలకు వివరించారు. అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, టైలర్లు, మహిళలకు శాలువాలు కప్పి ఘనంగా ఆమె సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరారు. మహిళా సాధికారతే ధ్యేయంగా అన్ని రంగాలలో వృద్ధి చెందాలని అన్నారు.



## పారిశుద్ధ్య కార్మికులను గౌరవిద్దాం వారి సేవలు మరువలేనివి..

### కట్టా స్వరూప రాణి

*వైరా టౌన్ మార్చి 8 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ ఐదవ వార్డు కౌన్సిలర్ కట్టా స్వరూప రాణి ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించు కొని వారి ఇంటి వద్ద పారిశుద్ధ కార్మికులతో కలిసి మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. .ఈ సందర్భంగా కేక్ కట్ చేసి తినిపించారు, ఈ సందర్భంగా పారిశుద్ధ కార్మికులకు స్వీట్ బాక్సును పంపిణీ చేసి ఆర్థిక చేయూత అందించారు. అనంతరం కౌన్సిలర్ కట్టా స్వరప రాణి మాట్లాడుతూ సమాజంలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని రాజకీయం వ్యాపారం వైద్యంతో పాటు నాసా లాంటి పరిశోధన కేంద్రంలో కూడా మహిళలు దూసుకుపోతున్నారని ఆమె అన్నారు, పారిశుద్ధ్య కార్మికులను మనం పూజించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, పారిశుద్ధ్య కార్మికుల వలనే మనమంతా ప్రశాంత వాతావరణంలో ఉంటున్నామని వారిని గౌరవించాలని ఆమె అన్నారు. పారిశుద్ధ్య కార్మికులు లేకపోతే ఎక్కడ శుభ్రత కనిపించదని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పారిశుద్ధ్య కార్మికుల మధ్య చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని కట్టా స్వరూపరాని అన్నారు. ఈ కార్యక్రమంలో సామ్రాజ్యం, బత్తుల రాణి, కుమారి, లీల, శైలజ వేముల లీల, వెంకటమ్మ ,ఉపేందర్ ,సుందరి, కవిత, బత్తుల సామ్రాజ్యం, అరుణ ,రమణ, నాగమణి, పాల్గొన్నారు.






## తాటిపూడిలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

### పర్యవేక్షించిన సర్పంచ్ జవ్వాజి అశ్విని

*వైరా రూరల్ మార్చి 8 ప్రభాతవార్త*

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా ఆదివారం తాటిపూడి గ్రామంలో సర్పంచ్ అశ్విని నాగరాజు ఆధ్వర్యంలో వివిధ రకాల పారిశుద్ధ్య పనులతో పాటు అంతర్జాతీయ మహిళా దినోత్సవం



సందర్భంగా మహిళా గ్రామసభను నిర్వహించి వైరా మండల సర్పంచ్ సంఘానికి ఉపాధ్యక్షురాలుగా ఎన్నికైనందుకు తాటిపూడి సర్పంచ్ జవ్వాజి అశ్విని నాగరాజు కి, గత నలభై సంవత్సరాలుగా ఎందరికో పురుడు పోసిన మంత్రసానిగా మరియు రిటైర్డ్ ఆయమ్మ సావిత్రమ్మకు, మండల అధికారి రాజ్యలక్ష్మి మ్మ గారికి, సెక్రటరీ శ్రీలతకు సన్మానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఉప సర్పంచ్ షేక్ ఇస్మాయిల్ వార్డ్ మెంబర్స్ నాగలక్ష్మి మ్మ, సంధ్యారాణి మరియు పంచాయతీ మహిళా సిబ్బంది, తదితర గ్రామ మహిళలు పాల్గొన్నారు

## మున్సిపల్ కార్యాలయం లో మహిళా దినోత్సవం.

### చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ ను సన్మానించి కమిషనర్

*వైరా టౌన్ మార్చి 8(ప్రభాతవార్త)*

అంతర్జాతీయమహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మున్సిపల్ కార్యాలయం లో చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ ను, మహిళా కౌన్సిలర్లను మెప్మా సిబ్బందిని, కమీషనర్ యు గురులింగం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ డాక్టర్ చంద్రకళ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి అత్యంత ప్రాధాన్యత ఉన్నదని,





మనకు స్వాతంత్రం రాక ముందు నుండే ప్రపంచ వ్యాప్తంగా మహిళల ఆందోళనలు జరిగాయని, మహిళా అసమానతలకు వ్యతిరేకంగా ఉద్యమించిన క్లారా జెట్లిన్ నాయకత్వ లక్షణాలను పుణికి పుచ్చుకోవాలని, ఇంకా అనేక మంది మహిళలు త్యాగపూరితమైన పోరాటాలు చేసి నేడు మనం అనుభవిస్తున్న హక్కులను సాధించి పెట్టారని, అటువంటి మహిళా యోధులకు మహిళా దినోత్సవం వందనాలర్పిస్తుందని డాక్టర్ కాపా చంద్రకళ అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉండ్రు వరలక్ష్మి మ్మ, ముళ్ళపాటివిజయలక్ష్మి మ్మ, మాదినేని సునీత, తిరుపతి శివకుమారి, నల్లమోతు శైలజ, చింతనిప్పు సులోచన, గోరంట్ల శ్రీదేవి, వైరా లయన్స్ క్లబ్ కోశాధికారి గద్దె నీరజ మెప్మా సిబ్బందిని ఘనంగా సన్మానించారు.

# మున్సిపాలిటీలో కార్మికులకు రాగి జావా ప్రారంభించిన ఎమ్మెల్యే..





**సత్తుపల్లి మార్చి 8 ప్రభాతవార్త:**
అంతర్జాతీయమహిళా దినోత్సవం సందర్భంగా సర్దార్ జలగం వెంగళరావు భవనం, సత్తుపల్లి మున్సిపాలిటీలో ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి మున్సిపల్ కార్మికులకు ఎండలు తీవ్రతరంగా ఉన్న దృష్ట్యా ఈ ఎండాకాలం మొత్తం ప్రతిరోజు ఉదయం కార్మికులు వారి పనికి వెళ్లే ముందు కార్మికుల ఆరోగ్య దృష్ట్యా ఎమ్మెల్యే ఆదేశాలు ప్రకారం నూతన మున్సిపల్ చైర్మన్ రిహన బేగం కమల్ పాషా వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమయి రాగిజావను కార్మికుల కోసం ప్రారంభించారు. ప్రతిరోజు ఉదయం కార్మికులకు రాగి జావ జొన్న జావా అందించడం జరుగుతుందని ఈసందర్భంగాతెలియజేశారు. అనంతరం మున్సిపల్ మహిళా కార్మికులకు మహిళా దినోత్సవం సందర్భంగా బహుమతులు అందించడం జరిగింది. మహిళా దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి పట్టణంలోని గిరిజన గర్ల్స్ హాస్టల్లో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మొక్కలు నాటి అనంతరం విద్యార్థుల తో కలిసి హాస్టల్లో అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె నరసింహ, మహిళా మున్సిపల్ కౌన్సిలర్స్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కార్మికులు, పాల్గొన్నారు..




## మహిళా సాధికారతకు నాంది పలికిన మహా నీయుడు ఎన్టీఆర్...

**- తెలుగు మహిళ అధ్యక్షురాలు బొంతు..**

**సత్తుపల్లి మార్చి 8 ప్రభాతవార్త :**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, నాటిఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావుమహిళా సాధికారికతకు నాంది పలికారని ఏంసూరు తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు బొంతు విజయలక్ష్మి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం గ్రామంలో విజయలక్ష్మి కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించడం, ప్రభుత్వ ఉద్యోగాల్లో 30 రిజర్వేషన్లు, మహిళా విశ్వవిద్యాలయాల ఏర్పాటు వంటి చారిత్రాత్మక నిర్ణయాల ద్వారా వారి ఆర్థిక, సామాజిక ప్రగతికి బాటలు ఆనాడు ఎన్.టి.రామారావు బాటలు వేశారు అని అన్నారు. నేడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు మహిళా సాధికారత, రక్షణ కోసం డ్వాక్రా మహిళల బలోపేతం, పొదుపు సంఘాలకు ప్రోత్సాహం, చంద్రన్న పెళ్లి కానుక వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. మహిళల ఆర్థిక స్వాలంబన కోసం రుణ సౌకర్యాలు, రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. మహిళలు తమ స్వశక్తితో ఎదగడానికి తెలుగుదేశం పార్టీ ఎన్నో పథకాలు, కార్యక్రమాలు చేపట్టిందని ఇంకా అనేక సంస్కరణలతో మహిళలు ముందుకు వెళ్ళాలని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వేంసూరు మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు బొంతు విజయలక్ష్మి మహిళలకు పిలుపునిచ్చారు.

## దేశ ప్రగతిలో స్త్రీల పాత్ర కీలకం..

**- డిపోలో ఘనంగా మహిళ దినోత్సవం వేడుకలు...**

**- డిపో మేనేజర్ లక్ష్మీనారాయణ..**



**సత్తుపల్లి మార్చి 8 ప్రభాతవార్త :**
దేశ ప్రగతిలో స్త్రీల పాత్ర కీలకమని, మహిళలే మహా శక్తివంతులు అని సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీ నారాయణ అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి డిపోలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డల విజయాలు ఎందరికో ఆదర్శమని, కష్టాలను అధిగమించి విజయాలు సాధించే శక్తి మహిళలకు ఉంటుంది అని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సత్తుపల్లి సిడిపిఒ మెహ్రూన్నీస బేగం మాట్లాడుతూ ఈ సృష్టికి మూలం మహిళలు అని, మహిళలు అనేక రంగాలలో ముందంటున్నారు అని అన్నారు. మహిళా శక్తి ప్రపంచానికి తెలిసే విధంగా ప్రతి మహిళ కృషి చేయాలి అని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు సత్తుపల్లి ఆర్టీసీ గ్యారేజీ ఆవరణలో జరగడం ఆనందదాయకమని అన్నారు. ముందుగా మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. అత్యధిక ఈపీకే సాధించిన మహిళా ఉద్యోగులను ఈ సందర్భంగా ఘనంగా డిపో మేనేజర్ సన్మానించారు. లాయల్ ప్యాసింజర్స్ విభాగంలో గత తొమ్మిది ఏళ్లుగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేస్తున్న ముగ్గురు మహిళా ప్రయాణికులను ఘనంగా సన్మానించి మెమెంటోలు అందజేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ ను కట్ చేసి అందరికి పంచి మహిళలు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ మహిళా సిబ్బంది డాన్సులు వేసి కేరింతలతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి ప్రవీణ్ కుమార్, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ చిలువేరు సాహితి, వెల్ఫేర్ బోర్డు సభ్యులు పద్మావతి, సైదిరెడ్డి, డిపో సూపర్వైజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ పట్టా అందుకున్న లలిత్ కుమార్

**సత్తుపల్లి మార్చి8 ప్రభాతవార్త :**



సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామానికి చెందిన మాజీ సొసైటీ అధ్యక్షుడు తుమ్మూరు శ్రీరాం ప్రసాద్ కుమారుడు లలిత్ కుమార్ దేశంలోని అత్యున్నత కళాశాలలో ఒకటైన ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐ ఎస్ బి) లో మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ ( ఎంబీఏ) లో విద్యాభ్యాసం పూర్తి చేశారు. ఈ సందర్భంగా హైదరాబాదులోని ఐ ఎస్ బి యూనివర్సిటీలో ఫైనల్ ఇయర్ పూర్తి చేసిన విద్యార్థులకు యూనివర్సిటీ పట్టాల పంపిణీ కార్యక్రమాల్లో భాగంగా లలిత్ కుమార్ కు ప్రొఫెసర్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ సిస్టం డిప్యూటీ డీన్ అకాడమీ ప్రోగ్రాం దీపామని చేతుల మీదుగా సర్టిఫికెట్ ను అందజేశారు. భారతదేశంలో ఈ ఐ ఎస్ బి కళాశాలలు కేవలం రెండే కాగా, వీటిలో ఒకటి రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని గచ్చిబౌలి లో ఈ కళాశాల ఉంది. ఈ కళాశాలలో చేరాలంటే అత్యధిక మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థులు కు మాత్రమే ప్రవేశం కలదు. అలాంటి మెరిట్ మార్కులు తుమ్మూరు లలిత్ కుమార్ సాధించటంతో ఈ కళాశాలలో ప్రవేశం లభించింది. ఎంబీఏ దిగ్విజయంగా పూర్తి చేయటంతో యూనివర్సిటీ ద్వారా లలిత్ కుమార్ పట్టా అందుకున్నారు.

## సర్పంచ్, పలు శాఖల మహిళలను సన్మానం...

**సత్తుపల్లి మార్చి 8 ప్రభాతవార్త :**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని కిష్టారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నరుకుల్ల రాజేశ్వరి అప్పారావు, ఉపసర్పంచ్ శీలం నాగరాణి, ఆధ్వర్యంలో ఘనంగా ఆదివారం మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా సర్పంచ్ నరుకుల్ల రాజేశ్వరి అప్పారావు, ఉప సర్పంచ్ శీలం నాగరాణి, లను అంగన్వాడి టీచర్లను, ఏఎన్ఎంలను,ఆశ వర్కర్లు, వివో లు, వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన మహిళను కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు నరుకుల్లా అప్పారావు, నరుకుల్ల రవి, గ్రామ కార్యదర్శి వెంకటరమణ, పలువురు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు రెండో రోజున ఆదివారం ప్రజాపాలన



ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా డోర్ టు డోర్ ఇంటింటికి తిరిగి చెత్తను సేకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, నరుకుల్ల రాజేశ్వరి అప్పారావు, శీలం నాగరాణి, గ్రామ కార్యదర్శి వెంకటరమణ, పంచాయతీ పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సంఘటిత పోరాటాలకు సంకేతం

**- ఐద్వా మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి**




**పెనుబల్లి, మార్చి 08, ప్రభాతవార్త :** అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సంఘటిత పోరాటాలకు సంకేతం అని ఐద్వా మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి అన్నారు. అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా ఐద్వా, ఆధ్వర్యంలో కొత్తలంక పల్లి సుందరయ్య కాలనీలో జనరల్ బాడీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం అనేది కేవలం శుభాకాంక్షలు, బహుమతులతో ముగిసే రోజు కాదని, ఇది కార్మిక మహిళల చరిత్రలో రక్తం, చెమట, ధైర్యం, తెగువతో చెక్కబడిన పోరాట దినమని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న శ్రమ దోపిడికి వ్యతిరేకంగా, సమాన హక్కుల కోసం, రాజకీయ హక్కుల సాధన కోసం వీధుల్లోకి వచ్చి పోరాడిన మహిళల త్యాగాలను స్మరించుకునే రోజు ఇదని తెలిపారు. ప్రస్తుతం దేశంలో ఫాసిస్టు ధోరణులు పెరుగుతున్న నేపథ్యంలో మహిళా ఉద్యమాలు మరింత బలంగా రావాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ పేద మహిళల జీవనాధారంగా ఉన్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నీరుగారుస్తూ మహిళల జీవనాధారాన్ని దెబ్బతీస్తోందని విమర్శించారు. దేశవ్యాప్తంగా జరిగిన కార్మిక, రైతు, ప్రజా ఉద్యమాల్లో మహిళలు కీలక పాత్ర పోషించారని, అదే స్ఫూర్తితో మహిళా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న బీజేపీ ప్రభుత్వంపై మహిళలు పోరాటాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గుడిమెట్ల బాబు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చిరంజీవి, ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు కండ సత్యం, గొల్లమందల సరసమ్మ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య మహిళ కార్మికులకు సన్మానం

**పెనుబల్లి, మార్చి 08, ప్రభాతవార్త :** ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా వి.ఎం. బంజర్ గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య మహిళ కార్మికులను ఘనంగా శాలువాలతో సత్కరించి స్వీట్లు తినిపించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్యా ప్రసాద్ సమక్షంలో శ్రీ రాజ సాయి మందిరం వి.ఎం బంజర్ జెన్నారెడ్డి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మహిళా కార్మికులను, మహిళా సోదరీమణులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. వార్డు నెంబర్ గుగులోతు రాము, జి పుల్లయ్య, ఇజ్రాయిల్, గ్రామపంచాయతీ గుమస్తా, ట్రాక్టర్ శీను హాజరై మహిళా సోదరీమణులను శాలువాలతో సత్కరించారు.

## నెల నెలా ఉచిత వైద్య శిభిరం విజయవంతం

*నేలకొండపల్లి మార్చి 8 ప్రభాతవార్త:*

సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని రావెళ్ల సత్యనారాయణ భవనం (సిపిఎం పార్టీ కార్యాలయం) నందు నిర్వహించిన 39నెల నెలా వైద్య శిభిరం సంపూర్ణంగా విజయవంతమైంది. ఈ వైద్య శిభిరంలో 165 మంది రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. వైద్య శిభిరంలో షుగర్, బీపీ, చెవి, ముక్కు, గొంతు, నేత్ర సంబంధిత వ్యాధులతో పాటు ఇతర సాధారణ జబ్బులకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. బీపీ, షుగర్, గ్యాస్ట్రిక్ వ్యాధులకు నెలకు సరిపడా మందులను కేవలం రూ.100లకే అందించారు. ఈ వైద్య శిభిరంలో డాక్టర్ రంజిత్ రావెళ్ల ఎంబీబీఎస్ ఎండీ (జనరల్ ఫిజీషియన్ ), డాక్టర్ గుడుపూడి రాజేష్ ఎంబిబిఎస్ డీఎన్బీ చెవి ముక్కు గొంతు వైద్య నిపుణులు, డాక్టర్ జయశ్రీ అడపా నేత్ర వైద్య నిపుణులు ఎంబిబిఎస్ యంస్ ఆప్తమాలజీ ఫెల్లో ఇన్ ఐఒల్ యంటీరియర్ సెగ్మెంట్ రోగులకు వైద్య సేవలను అందించారు.వైద్య శిభిరానికి వచ్చిన రోగులకు స్థానిక వ్యాపార ప్రముఖులు మాటూరి శేషగిరిరావు, కీర్తిశేషులు సుగుణ దంపతుల కుమారుడు మాటూరి సుబ్రహ్మణ్యం అల్పాహార వితరణ చేశారు. బీపీ చెక్ చేసి మాత్రలు వేసుకునే విధానంలో సేవలందించిన ఈగ అనిల్ కుమార్, గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, షేక్ తానీషా, ఇతర వాలంటీర్ లు సహకారం అందించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ఏటుకూరి రామారావు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కోసం నిరంతరం ఎన్టీఆర్ ఫౌండేషన్ కృషి చేస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కొప్పుల వెంకటరామిరెడ్డి , ట్రస్ట్ సభ్యులు కట్టెకోల వెంకటేశ్వర్లు, పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, షేక్ జమాల్ పాషా, వాలంటీర్ లు వల్లంచెట్ల భాస్కరరావు, కొత్త సోమశేఖర్, చిట్ల భాస్కరరెడ్డి, ఏలూరి కోదండ రామారావు, దండా సైదారావు తదితరులు పాల్గొన్నారు.



## దండా వెంకయ్య సేవలు చిరస్మరణీయం

### రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు వెల్లడి

*నేలకొండపల్లి, మార్చి 8 ప్రభాతవార్త:*

రాజేశ్వరపురం గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన దండా వెంకయ్య సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు వెల్లడించారు. రాజేశ్వరపురం గ్రామ ప్రముఖుడు, రిటైర్డ్ అధ్యాపకుడు స్వర్గీదండా వెంకయ్య 25వర్ధంతిని ఆదివారం కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దండా వెంకయ్య చిత్రపటంకు పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ అధ్యాపక వృత్తి చేసుకుంటూ అనేక మంది నిరుద్యోగులకు అండగా దండా వెంకయ్య నిలిచారని చెప్పారు. గ్రామాభివృద్ధి కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని ఆయన చెప్పారు.అన్ని వర్గాల ప్రజల హృదయాలలో వెంకయ్య ఎల్లప్పుడూ నిలిచి ఉంటారని అన్నారు. దండా వెంకయ్య సేవ కార్యక్రమాలను కుమారుడు దండా ప్రవీణ్ కొనసాగించటం ఎంతో అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ మాజీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, రాజేశ్వరపురం గ్రామ సర్పంచ్ దండా రంగయ్య, గ్రామ పెద్దలు చిట్యాల రమేష్, పగిళ్ల పృధ్వీ, వీరెల్లి నాగరాజు, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



## వేసవి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి

### చైర్ పర్సన్ పోకబత్తిని అనితకు సిపిఐ కౌన్సిలర్ల విన్నపం

### మహిళా దినోత్సవం పురస్కరించుకొని సాలువతో చైర్ పర్సన్ కు సత్కారం

*ప్రభాత వార్త ఖమ్మం రూరల్:*

వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నీటి ఎద్దడి లేకుండా ఏదులాపురం మున్సిపాలిటీలో వేసవి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని చైర్ పర్సన్ పోకబత్తిని అనితకు సిపిఐ కౌన్సిలర్లు కోరారు. ఈ మేరకు 23 వ డివిజన్ సాయి గణేష్ నగర్ లోని చైర్ పర్సన్ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య సమావేశంలో విన్నవించారు. ఈ సందర్భంగా 28వ వార్డు కౌన్సిలర్ దండి రంగారావు మాట్లాడుతూ... పెరగబోవు ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు తాగునీటి సరఫరా ఆరోగ్య సేవలు అగ్ని ప్రమాదాల నివారణ పర్యావరణ పరిరక్షణ అంశాలపై సమగ్ర యాక్షన్ ప్లాన్ అవసరమన్నారు అధికారులు ప్రణాళికా ప్రకారం గ్రామాలు పట్టణాల్లో తాగునీటి కొరత ఉన్న ప్రాంతాలను గుర్తించి ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. బోర్లు నీ ట్యాంకులు మరమ్మత్తులు చేయించి నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు వేసవికాలంలో హీట్ స్ట్రోక్ కేసులు పెరిగే అవకాశం ఉన్నందున ప్రత్యేక ఏర్పాట్లు పై దృష్టి సారించాలన్నారు అలాగే వార్డుల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం మేలు అన్నారు. అంతేకాకుండా 28 వార్డులోని శ్రీరామ్ నగర్, చైతన్య నగర్, సాయి బృందావన్ నగర్ లో నీటి ఎద్దడి రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 30, 32 వార్డుల్లో నీటి ఎద్దడి, సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి కనబరచాలన్నారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని చైర్ పర్సన్ పోకబత్తిని అనితను సిపిఐ కౌన్సిలర్ల ఆధ్వర్యంలో శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, 32వ వార్డు కౌన్సిలర్ మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, 26వ వార్డు కౌన్సిలర్ బానోతు దివ్య, పలు వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే కందాళకు ఘన సన్మానం

*కూసుమంచి, మార్చి 8 (ప్రభాతవార్త) :*

పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డికి కూసుమంచి మండల కేంద్రంలోని సి.ఎస్.ఐ ఇమ్మానుయేల్ చర్చి నందు ఆదివారం ఘన సన్మానం చేశారు. ఆయనకు ఇమ్మానియేల్ చర్చి సంఘస్తులు పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పూలు చల్లుతూ చర్చిలోకి ఆహ్వానించారు. మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డిని సంఘస్తులు పూలమాలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘ పెద్దలు మాట్లాడుతూ పాలేరు ఎమ్మెల్యేగా ఉన్న సందర్భంలో చర్చి ఎక్స్టెన్షన్ బలిపీఠ నిర్మాణం కోసం రూ.5 లక్షలు వితరణగా ఇచ్చారని దాంతో బలిపీఠం నిర్మించి, టైల్స్ వేసి, చర్చి చుట్టూ బండలు వేసి సుందరంగా చేసామన్నారు. అలాగే కందాళ ఇచ్చిన రూ.5 లక్షల్లో కూసుమంచి పాస్ట్రేట్ చర్చిలు పాత కూసుమంచి చర్చి ప్రహారిగోడ నిర్మాణానికి రూ.90 వేలు ఇచ్చామన్నారు. ఇమ్మానియేల్ చర్చికి రూ.3 లక్షలు ఖర్చు చేశామన్నారు. గట్టు సింగారం చర్చికి రేకుల నిర్మాణం కోసం రూ.60 వేలు, ఉర్లుగొండ చర్చికి ప్రహరీ కూడా నిర్మాణానికి రూ.30 వేలు, నాయకన్ గూడెం చర్చికి విద్యుత్ ఉపకరణాలు, వైరింగ్ బోర్డుల కోసం రూ.20 వేలు ఖర్చు చేశామన్నారు. మొత్తం రూ.5 లక్షలతో కూసుమంచి ఫాస్ట్రేట్ లోని ఐదు చర్చిలను సుందరీకరించామన్నారు. దీనికి కారణం కందాళ ఉపేందర్ రెడ్డి కావడం గర్వకారణంగా ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ.. చిన్న చిన్న సమస్యల కోసం ప్రజలు ఇబ్బంది పడుతుంటే బాధపడుతున్న ఏ చిన్న సమస్య నా దగ్గరకు వచ్చినపుడు ఆ సమస్యను తీర్చుకోగలిగా సహాయం అందించిన ఇప్పుడు ఏం జరుగుతుందో మీరే ఆలోచించుకోవాలన్నారు. ఇప్పటికైనా ప్రజల అవసరం ఉంది అంటే తప్పకుండా సహాయం అందిస్తా. ఇప్పుడు ఎప్పుడూ కూడా సాయం అందిస్తూనే ఉంటా. సేవ చేయాలనే కాంక్షతోనే ఆనాడు రాజకీయాల్లోకి వచ్చానన్నారు. ఎల్లప్పుడు సేవ చేయాలనే ఆలోచనతోనే ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ గ్రూప్ చైర్మన్ రెవరెండ్ రమేష్, కూసుమంచి పాస్ట్రేట్ చైర్మన్ శ్రీనివాస్, సంఘ పెద్దలు కూసుమంచి బీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శి వేముల వీరయ్య, ఎండి ఆసీపాషా, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.






## పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి సిపిఎం

*తల్లాడ, మార్చి 08, ప్రభాతవార్త*

పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యంలో మండల పరిధిలోని నరసింహారావుపేటలో ఆదివారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ అధికారంలో ఉన్న మోడి ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వం అని ప్రచారం చేసుకుంటూ గ్యాస్ ధరలు పెంచి పేద ప్రజలపై భారాలు మోపుతుందన్నారు. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని లేని పక్షంలో ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లమోతు మోహన్‌రావు, చల్లా నాగేశ్వరరావు, పిన్ని వెంకటేశ్వర్లు, గోపిశెట్టి నరేష్, శనకాల సీతారామయ్య, గోన కృష్ణారావు, సోదా శాసమ్మ, గోపిశెట్టి సరోజిని, పిన్ని రామాంజమ్మ, చిర్రా చంద్రకళ, సునీత, సుదా నాగమ్మ, గోన నీలమ్మ, దుద్దుకూరి భద్రమ్మ, సోదా ధనమ్మ, పులి పద్మ, పిల్లల రామకృష్ణ, గువ్వల నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

*తల్లాడ, మార్చి 08, ప్రభాతవార్త*

తల్లాడ మండలంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయా గ్రామపంచాయితీల్లో ప్రజాప్రతినిధులు కేక్‌లు కట్‌చేసి అభినందనలు తెలుపుకున్నారు. ఎంపిడిఓ శ్రీధర్‌రాజు, ఎంపిఓ ఏనుగు సురేష్‌బాబు మండల వ్యాప్తంగా జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మల్లవరంలో కటికి కిరణ్‌కుమార్, అన్నారుగూడెంలో గొడ్ల ప్రభాకర్‌రావు, మిట్టపల్లిలో పోట్రు, అంబేద్కర్ నగర్‌లో మర్సకట్ల ఇందిర ఆధ్వర్యంలో పెద్ద పెద్ద కేక్‌లు కట్ చేసి, హాజరైన మహిళలకు శాలువాలతో సత్కరించారు. ఇటీవలే సర్పంచ్‌గా ఎన్నిక కావడం పంచాయితీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయడంతో మంచి ఊపుమీదున్న ప్రజాప్రతినిధులు హుషారుగా కార్యక్రమంలో పాల్గొంటున్నారు. రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో ఇలాగే పంచాయితీలకు నిధులు మంజూరైతే సర్పంచ్‌లు రాబోయే ఎన్నికల్లో కూడా గెలిచేందుకు పోటీపడే విధంగా ఉవ్విళ్ళూరే పరిస్థితి నెలకొంది. ఈ కార్యక్రమాల్లో కార్యదర్శులు ఎన్‌యుఎంవి కృష్ణారావు, ఎస్‌కె.సిద్ధిఖ్ మియా, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# నవమికి ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు

**ఈసారి ప్రత్యేకంగా పాలిహౌజ్ లు ఏర్పాటు**

**భక్తులు బస చేసే ప్రాంతం నుంచి కళ్యాణ మండపం వరకు రవాణా సౌకర్యం**

**దాదాపు పూర్తయిన దేవస్థానం లోని కళ్యాణ పనులు**

**అనునిత్యం హోటల్స్ లోని ఆహార పదార్థాలపై నిఘా**

**జిల్లా కలెక్టర్ అంకిత్**



భద్రాచలం ప్రభాతవార్త

ఈ నెల 27,28 తేదీలలో భద్రాచలంలో జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం మహోత్సవం మరియు పట్టాభిషేకం వేడుకను తిలకించడానికి వివిధ రాష్ట్రాల నుంచే కాక వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని భద్రాచలం వచ్చే భక్తుల కోసం చలువ పందిళ్ల, త్రాగునీరుతో పాటు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని, భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి కల్యాణానికి మరియు పట్టాభిషేకం మహోత్సవానికి అధిక సంఖ్యలో తరలిరావాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. ఆదివారం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్న అనంతరం కళ్యాణం ఏర్పాట్ల కొరకు మిథిలా స్టేడియంలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం మరియు పట్టాభిషేకం తిలకించడానికి వచ్చే భక్తులకు వేసవిని దృష్టిలో పెట్టుకొని ఇరిగేషన్ శాఖ ద్వారా కల్యాణ మండపంలోని భక్తులకు మరియు కళ్యాణం మండపం బయట ఉండే భక్తులకు ఇరిగేషన్ శాఖ ద్వారా ప్రత్యేకంగా పాలి హౌజ్ లు ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రస్తుతం దేవస్థానానికి సంబంధించిన అన్ని పనులు పూర్తి అయిపోయాయని, కళ్యాణ మండపంలో జరగవలసిన ఏర్పాట్లను ప్రత్యేకంగా అధికారులను నియమించడం జరిగిందని, అధికారులు వారికి అప్పగించిన పనుల ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారని అన్నారు. వివిధ రాష్ట్రాల నుండి భక్తులు భద్రాచలం రాగానే వారికి కళ్యాణమండపానికి నేరుగా వెళ్లడానికి ముఖ్యమైన ప్రదేశాలలో భక్తులకు తెలిసే విధంగా ఫ్లెక్సీలు, రూట్ మ్యాప్ లు ఏర్పాట్లు చేస్తున్నామని, భక్తులందరికీ స్వామివారి తలంబ్రాలు, ప్రసాదాలు అందరికీ అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎండాకాలం నడుస్తున్నందున భక్తులు వారు బసచేసే ప్రాంతం నుండి కళ్యాణ మండపానికి రావడానికి రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని, కళ్యాణం తిలకించడానికి వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని, అందుకు భక్తులు కూడా అధికారులకు సహకరించి స్వామివారి కల్యాణాన్ని కనులారా తిలకించి తిరిగి మీ గమ్యస్థానాలకు చేరుకోవాలని అన్నారు.

భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, శ్రీ స్వామివారి కళ్యాణం తిలకించడానికి వచ్చే భక్తులు కనులారా కళ్యాణము పట్టాభిషేకం తిలకించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తూ అలాగే ప్రసాదం కౌంటర్లు తలంబ్రాల కౌంటర్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నామని ఎక్కడపడితే అక్కడ తినుబండారాలు తిని ఆరోగ్యం పాడు చేసుకోకుండా ప్రత్యేకంగా ఫుడ్ సేఫ్టీ అధికారులను తనిఖీ చేసే విధంగా చర్యలు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మ్రిణాలి శ్రేష్ఠ, దేవస్థానం ఈవో దామోదర్ రావు, దేవస్థానం డి ఈ రవీందర్, తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మార్చి 22 నుండి అభయ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

ఖమ్మం అర్బన్, మార్చి 8(ప్రభాతవార్త)

ఖమ్మం కార్పొరేషన్ 4వ డివిజన్ యు పి హెచ్ కాలనీలో వెలసి ఉన్న స్వయంభూ శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మార్చి 22నుండి నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివావారం శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి 22వ వార్షిక బ్రహ్మోత్సవాల గోడపత్రికను ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అల్లిక అంజయ్య మాట్లాడుతూ.. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బెల్లి కొండలరావు కోశాధికారి పల్లపు సత్యం గౌరవ అధ్యక్షులు బొల్లి కొమరయ్య గౌరవ సలహాదారులు పల్లె బోయిన చంద్రయ్య మేకల వీరన్న ఉపాధ్యక్షులు బందు వెంకన్న గుగ్గులోత మణికంఠ అల్లిక వీరబాబు రాచకొండ వెంకటేశ్వర్లు సహాయ కార్యదర్శి గుగ్గులోతు విజయ సంఘటన కార్యదర్శి పురం తిరుపతయ్య ప్రచార కార్యదర్శి ఐతనబోయిన వెంకటేశ్వర్లు ఉత్సవ కార్యదర్శిలు వల్లపు మల్లయ్య శిల్ప దుర్గాప్రసాద్ బానోత్ మల్సూర్ నాయక్ భువనగిరి వీరయ్య ఆలేటి రామారావు వల్లోజు రాజు ఆలేటి నాగేశ్వరరావు బానోత్ సాలమ్మ ఎర్రోజు ఉమా సరికొండ వెంకట్ నారాయణ పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**గర్భాశయ క్యాన్సర్ నిర్మూలనకు హెచ్‌పివి టీకా ఒక వరం**

**బాలికల ఆరోగ్య సంరక్షణతోనే సమాజం సురక్షితం**

**అవగాహనతోనే ప్రాణాంతక వ్యాధులను జయించవచ్చు**

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ అంకిత్**

కొత్తగూడెం, మార్చి 8 ప్రభాతవార్త:



బాలికల ఆరోగ్య సంరక్షణతోనే సమాజం సురక్షితంగా ఉంటుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలికలను గర్భాశయ కంఠ క్యాన్సర్ నుండి రక్షించేందుకు ప్రభుత్వం చేపట్టిన హెచ్‌పివి (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకా కార్యక్రమాన్ని ఆదివారం ఆయన కొత్తగూడెం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహనా సదస్సులో ఎమ్మెల్యే మాట్లాడుతూ... క్యాన్సర్ వంటి మహమ్మారిని ప్రాథమిక దశలోనే నివారించేందుకు ఈ టీకా ఎంతో దోహదపడుతుందని, దీనిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, జిల్లాలోని అర్హులైన బాలికలందరికీ ఈ టీకా అందేలా వైద్య ఆరోగ్య శాఖ పకడ్బందీ చర్యలు తీసుకుంటోందని తెలిపారు. మూఢనమ్మకాలను వీడి శాస్త్రీయ పద్ధతుల్లో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, మహిళల సంక్షేమం కోసం యంత్రాంగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రాధామోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి పారిశుద్ధ్యంలో స్పష్టమైన మార్పు కనపడాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం వైద్య విభాగం, మార్చి8(ప్రభాతవార్త)

వారం రోజుల వ్యవధిలో ఆసుపత్రి పారిశుద్ధంలో స్పష్టమైన మార్పు తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఆదివారం ఖమ్మం జనరల్ ఆసుపత్రి లోని పారిశుద్ధ్య నిర్వహణను 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. ఆస్పత్రి సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ కేంద్ర భవనం నిర్మాణ పనులను, పార్కింగ్ స్థలం, ఆసుపత్రి పరిసరాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ...ఆర్ఎంఓ లు ఆసుపత్రి నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, సిబ్బంది హాజరు నుంచి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయా లేదా అనే అంశం వరకు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రి వద్ద పార్కింగ్ సక్రమంగా నిర్వహించేందుకు ఒక ఏజెన్సీ గుర్తించి బాధ్యతలు అప్పగించాలని తెలిపారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఆస్పత్రిలో పనికి రాని పాత ఫర్నిచర్, ఎక్విప్మెంట్ పూర్తి స్థాయిలో తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడ కూడా చెత్త ఉండటానికి ఆస్కారం ఉండవద్దని అన్నారు. ఖమ్మం జనరల్ ఆసుపత్రికి నిబంధనల ప్రకారం 200 మంది పారిశుద్ధ్య సిబ్బంది ఉన్నప్పటికి ఆసుపత్రి పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మార్చి 15 వరకు చేపట్టే ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ లో భాగంగా ఆసుపత్రిలో స్పష్టమైన మార్పు కనిపించాలని, పారిశుధ్య సిబ్బందికి సరిగ్గా డ్యూటీ కేటాయిస్తూ ఫలితాలు వచ్చేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రాబోయే వర్షాకాలంలో ఆసుపత్రి ప్రాంగణంలో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో ఆవరణలో నిర్మించనున్న రోడ్డుపై నీరు నిల్వ ఉండకుండా నాణ్యతతో చేపట్టాలని, ఆసుపత్రిలో అవసరమైన టాయిలెట్స్ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, అవసరమైతే అదనపు పారిశుద్ధ్య స్టాఫ్ నియమించి వేగంగా ఆసుపత్రి, పరిసరాలు క్లీన్ చేయాలన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, ఆర్ఎంఓ డా. రాంబాబు, డా. రాజేంద్రప్రసాద్, వైద్య అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# భగ్గు మంటున్న సూర్యుడు.

**వేడిగాలులు..ఉక్కపోత..**

**మార్చి మొదటి వారంలోనే పెరిగిన ఉష్ణోగ్రతలు.**

**వడదెబ్బ నుంచి రక్షణ తప్పనిసరి.**

**అత్యవసరం అయితేనే బయటకు రావాలంటున్న వైద్యులు.**

*ఏన్కూరు, మార్చి 08, ప్రభాతవార్త :*

భానుడు ఉగ్రరూపాన్ని దాల్చుతున్నాడు.ఫిబ్రవరి వరకు కాస్త..అటు ఇటుగా ఉన్న వాతావరణం..మార్చి మొదటి వారం ముగిసే సరికి భానుడు తన విశ్వ రూపాన్ని చూపిస్తుంది.రాబోయే రెండు..మూడు రోజుల్లో ఎండలు మరింత ముదిరే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది..సెగలు కక్కు తున్న సూర్యుడు ప్రతాపానికి జనం బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. భానుడు రోజు రోజుకు నిప్పుల వర్షం కురిపించడంతో ఇప్పుడే 35 డిగ్రీల అ ధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.ఉదయం10:00 గంటల నుంచి ఎండ తీవ్రత అధికంగా ఉంటుంది.నీడ పట్టున ఉన్నప్పటికీ వేడి సెగలు ముఖాలను తాకుతుంది.ఎండ వేడిమిని తట్టుకోలేక రోజువారి కూలీలు..రైతులు..ఉపాధి కూలీలు..చిన్నపిల్లలు..వృద్ధులు..రోగులు అల్లాడుతు న్నారు.మార్చిలోనే ఇ లా ఉంటే..ఏప్రిల్..మే..నెలలో ఎండలు ఎలా ఉంటుందో ఊహించుకుంటేనే భయమేస్తుందని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.పగటి వేళల్లో ప్రజలు బయటకు రావాలంటేనే బెంబేలెత్తి పోతున్నారు.కొంత మంది ఎండలో బాగా తిరగడంతో శరీరంలోని నీటి శాతం..తగ్గిపోయి బలహీనత చోటు చేసుకుం టుంది.దీంతో బ్లడ్ ప్రెషర్ (బీపీ)తో పడిపోయే ప్రమాదం పొంచి ఉంది.దీంతో పాటు తలనొప్పి..తలతిరగడం లాంటి అనేక రకాల శారీరక సమస్యలు తలె త్తుతాయి.ముఖ్యంగా ఎండ వేడిమికి వడ దెబ్బ తగిలే ప్రమాదం ఉంది.వడ దెబ్బ తీవ్రతతో ప్రాణాల సైతం కోల్పోవలసి వస్తుంది.వడ దెబ్బ తగలకుండా ఉండేందుకు తగిన ముందస్తు జాగ్రత్తలు..నివారణ చర్యలు తీసుకుంటే సమ స్యలను అధిగమించవచ్చని వైద్యులుసూ చిస్తున్నారు.

**వడదెబ్బ లక్షణాలు.**

వేసవిలో ఎంతో మంది ప్రజలు వడదెబ్బతో ఎన్నో అవస్థలు పడుతుంటారు. కొంత మంది ఏకంగా ప్రాణాలను సైతం కోల్పోతారు.వడదెబ్బ లక్షణాలను ముందే గుర్తించి..తగిన జాగ్రత్తలు పాటిస్తే వడ దెబ్బ బారి నుంచి శరీరాన్ని కా పాడుకోవచ్చని వైద్యులు పేర్కొంటున్నారు.వడ దెబ్బకు గురైన వారి శరీరం వేడిగా ఉండి..చెమట పట్టదు..చర్మం వేడిగా..పొడిగా మారి ఎర్రబడుతుంది.. విపరీతమైన తలనొప్పి..తల తిరుగుడు..కండ్లు తిరిగి పడిపోవడం..ఇలాంటి సమస్యలు బాధిస్తాయి.శ్వాస పీల్చుకోవడంలో తీవ్ర ఇబ్బందికరంగా ఉంటుం ది.అలసట..నిసత్తువ నెలకొంటుంది.గుండె కొట్టుకొనే వేగం పెరగడం సంభవి స్తుంది.చిరాకు..కంగారు..అపస్మారక స్థితితో ఇబ్బందులేదుర్కొంటారు.వాం తులు సంభవిస్తాయి.మానసికమైన కలత..పెద్దవారు స్పృహ కోల్పోవడం..చి వరకు మెదడు పనితీరు మారిపోవడం లాంటి అనేక సమస్యలతో ఎన్నో ఇ బ్బందులు పడాల్సి వస్తుంది.

**వీరిపై తీవ్ర ప్రభావం.**

వడదెబ్బతో కొం తమంది సాధారణ వ్యక్తుల కంటే అధికంగా బాధపడతారు. వారిలో మొదటగా చిన్నపిల్లలు..వృద్ధులు.. స్థూలకాయులు..గర్భిణీ మహిళ లు..గుండె జబ్బు వ్యాధిగ్రస్తులు..క్రీడాకారులు..అతిమూత్ర వ్యాధితో బాధప డుతున్న వారు..అధికంగా మద్యపానీయాలు సేవించేవారు..ఎండలో ఎక్కు వగా తిరిగేవారు..కొన్ని రకాల మందులు నిత్యం వేసుకునే వారికి వడ దెబ్బ అధికంగా సంభవిస్తుంది.

**వడదెబ్బకు గురైన వ్యక్తికి ప్రథమ చికిత్స.**

..ఎండ దెబ్బకు గురైన వ్యక్తికి సత్వరమే ప్రథమ చికిత్స చేయాలి.చికిత్సలో ఆ లస్యమైతే శరీర అవయవాలు దెబ్బ తినడంతో పాటుగా ప్రాణాపాయస్థితి నె లకొనే అవకాశాలున్నాయి.వైద్యుల వద్దకు వెళ్లే లోపే ప్రథమ చికిత్స తప్పని సరిగా చేయాల్సిందే.వడదెబ్బకు గురైన వారిని శరీర ఉష్ణోగ్రతను తగ్గించేందు కు వెంటనే నీడకు చేర్చాలి.దుస్తులు విప్పి చల్లటిగుడ్డతో శరీరాన్ని తుడచాలి. ఎండ దెబ్బకు గురైన వ్యక్తికి చల్లని గాలి తగిలేలా చూడాలి.శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి తీసుకోచ్చేలా ఉప్పు కలిపిన మజ్జిగ..గ్లూకోజ్ ద్రావణం..ని మ్మరసాన్ని తాగించాలి.వీలైనంత త్వరగా ఆసుపత్రికి తీసుకెళ్లాలి.

**తీసుకోవలసిన జాగ్రత్తలు..**

ముందు జాగ్రత్తలు తీసుకుంటే వడదెబ్బకు గురికాకుండా శరీరాన్ని కాపాడు కోవచ్చు అని వైద్యులు పేర్కొంటున్నారు.ఎండ వేడిమి నుంచి..తగిన జాగ్రత్త లతో ఉపశమనం పొందవచ్చు.వేసవిలో వదులుగా ఉండే..తెల్లటి కాటన్ దు స్తులను అధికంగా ధరించాలి.జీన్స్ లాంటి మందంగా..బిగుతుగా ఉండే దు స్తులను వాడొద్దు.ఎండలో వెళ్లిన ప్రతిసారి తలకు టోపిని ధరించాలి..అవస రమైతే గొడుగుని ఉపయోగించాలి..కండ్లకు చల్లదనాన్ని ఇచ్చే కూలింగ్ అ ద్దాలు ధరించాలి..ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి..హెల్మెట్ పెట్టు కునే ముందు నీళ్లతో తడిపిన తెల్లటి గుడ్డను తలకు కట్టుకోవాలి..ఎండలో ప ని చేసేవారు గంటకు తప్పనిసరిగా నాలుగు లీటర్ల నీటిని తాగాలి..ఇంటి ప ట్టున ఉండేవారు రోజుకు15 గ్లాసుల నీటిని తప్పనిసరిగా తాగాలి..పుచ్చకా యలు..దోసకాయలు. ద్రాక్ష పండ్లు..నిమ్మరసం..పండ్ల రసాలు అధికంగా తీ సుకోవాలి..చెమట ద్వారా కోల్పోయే లవణాలను తిరిగి పొందేందుకు కొబ్బరి నీళ్లు..ఉప్పు పంచదార కలిపిన నీటిని తాగాలి..ఎండలో ఎక్కువసేపు ప్రయా ణం చేయాలసి వస్తే రెండు గంటలకు ఒకసారి కొద్దిసేపు నీడకు విశ్రాంతి తీసు కోవాలి..ఎట్టి పరిస్థితుల్లో మిట్ట మధ్యాహ్నం పిల్లలను..వృద్ధులను బయటకు పంపొద్దు..కారంమసాలా పదార్థాలను తగ్గించాలి.తాజా కూరగాయలు..ఆ కు కూరలు..రాగి అంబలి..జొన్న అంబలి తీసుకోవాలి.పరిశుభ్రతకు అధికప్రా ధాన్యత ఇవ్వాలి.ఇంట్లో కిటికీలు తెరిచి ఉంచడం..ఫ్యాన్లు..కూలర్లు ఉపయో గించడం చేయాలి..భోజనం మితంగా చేయాలి.మద్యం..మాంసాహారముతో పాటు రోడ్లపై అమ్మే కలుషిత ఆహారము..రంగు పానీయాలు తీసుకో రాదు. ఇంటి పరిసరాలలో దోమలు లేకుండా చూడాలి..అవసరమైతే దోమతెరలను వాడాలి.మధ్యాహ్నం 12 గంటల నుంచి..నాలుగు గంటల వరకు బయటకు వెళ్లకుంటే వడదెబ్బ నుంచి కాపాడుకోవచ్చు.



## అన్ని రంగాలలో మహిళలు ముందం సర్పంచ్ హేమలత

*కారేపల్లి: మార్చి 8 ప్రభాతవార్త*

నేటి సమాజంలో పురుషులతోపాటు స్త్రీలు సమాన అవకాశాలు సాధిస్తూ అన్ని రంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నారనిపోలంపల్లి సర్పంచ్ దారావత్ హేమలత అన్నారు.109వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని పోలంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ధరావత్ హేమలత ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళలు నేడు ప్రపంచానికే స్ఫూర్తిగా నిలుస్తున్నారు. అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణిస్తున్నారు. కుటుంబ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తూనే ఉద్యోగులుగా, ప్రజాప్రతినిధులుగా తమ సత్తా చాటుతున్నారన్నారుమహిళల అభ్యున్నతి ద్వారానే కుటుంబం, సమాజాభివృద్ధి సాధ్యమవుతుంది. అన్నారు. ప్రభు త్వాలు సైతం మహిళల సంక్షేమానికి ప్రత్యేక పథకాలను ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. రాజ కీయాల్లో కూడా మహిళలు ముఖ్య పాత్ర పోషిస్తున్నారన్నారు. చట్టసభల్లో రిజర్వేషన్లను అమలు చేయడంతో పార్లమెంట్ నుంచి పంచాయతీ, మున్సిపల్ వరకు రాజకీయాల్లో ప్రముఖ పాత్ర వహించడం విశేషం అన్నారు.మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని. ఆడబిడ్డల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తుందని గుర్తు చేశారు. మహిళ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుగులోత్ సర్వన్, వార్డు నెంబర్లు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు



## లక్ష్మీ ప్రసాద్ ను ఆశీర్వదించిన వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు

*కామేపల్లి, మార్చి 8 ప్రభాతవార్త:*

దేవేండ్ల నరసింహారావు నరసమ్మ దంపతుల కుమారుడు



లక్ష్మీ ప్రసాద్ ను అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు ఆశీర్వదించారు.ఆదివారం కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో నిర్వహించిన లక్ష్మీ ప్రసాద్ నిశ్చితార్థ కార్యక్రమంలో వారు పాల్గొని ఆశీర్వదించా రు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రాయల భాస్కర్ రావు,మాజీ ఉపసర్పం చ్ బత్తుల పుల్లయ్య,వడ్డెర సంక్షేమ సం ఘం జిల్లా నాయకులు బత్తుల నాగే శ్వరరావు,అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు రాయల వీరన్న తదితరులు పాల్గొని లక్ష్మీ ప్రసాద్ ను ఆశీర్వదించడం జరిగింది.

## కొత్త లింగాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ**

*కామేపల్లి, మార్చి 8 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.వేడుకలను



పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.మహిళలు ఒకరికి మరొకరు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.మహిళలు అన్ని రంగాల్లో రాణించి ప్రగతి పథంలో పయనించాలని మండల యువజన కాంగ్రెస్ నాయకులు, తాళ్ల గూడెం పంచాయతీ మాజీ వార్డు సభ్యులు నల్లమోతు వెంకట నరసయ్య ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఘనంగా నిర్వహించిన మహిళా దినోత్సవం వేడుకల్లో చెరుకుమల్ల స్వాతి, నల్లమోతు ఆశ, చెరుకుమల్ల ఉమా, వార్డు సభ్యురాలు సుజాత, చెరుకుమల్ల యశ్విత, నల్లమోతు కావ్య తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో ఘనంగా మహిళా దినోత్సవం

**ఆర్యవైశ్య మహిళా మండల కమిటీ**

**పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు ఘన సన్మానం**

*వైరా టౌన్ మార్చి8 ప్రభాతవార్త*

వైరా లోని వాసవి కళ్యాణ మండపంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆర్యవైశ్య మహిళా మండల కమిటీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మహిళలను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మహిళలు ఇంటి పని వంట పని కాకుండా రాజకీయ రంగంలో కూడా ముందుకు వెళుతున్నారని మహిళల అని రంగాలలో రాణించాలని పిల్లల బాగోగులు క్రమశిక్షణతో కూడిన కుటుంబం నడపాలని దుబారా ఖర్చులు తగ్గించి భర్తలకు సహకరించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు అదేవిధంగా 13వ వార్డులో సంఘ సేవకురాలు మాదినేని నాగరాణి ఆధ్వర్యంలో మహిళలకు ఘన సన్మానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షురాలు అనుమో లు కుమారి వైరా ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు బొగ్గవరపు సునీత వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మిట్టపల్లి మహాలక్ష్మి రాయల రోజా మిట్టపల్లి సంధ్య మిట్టపల్లి సుధ రంగా వాసవి 12వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత నూకల అన్నపూర్ణ రాయపూడి రజిని రాయల అన్నపూర్ణ సుగ్గల మాధవి నాళ్ళ నాగమల్లీశ్వరి మిట్టపల్లి పద్మజ గీత కొణతం గీత పాల్గొన్నారు

## నిరు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ప్రభుత్వ సంకల్పం

### - పినపాక ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 08:**



అన్ని వర్గాల నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడమే ప్రజా ప్రభుత్వ సంకల్పం అని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండలం సమితి సింగారంగ్రామం లో నిర్మించిన ఇందిరమ్మ నూతన ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ నిర్మాణ పథకాల ద్వారా పేద కుటుంబాల సొంత ఇంటి కల సాకారమవుతోందని అన్నారు. ప్రతి కుటుంబం సురక్షితమైన నివాసంలో ఆనందంగా, సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షి ంచారు. తొలుత లబ్ధిదారులు పి. వెంకటరమణ కుటుంబసభ్యుల తో కలిసి నూతన గృహాల్లో గృహప్రవేశ పూజలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీ రామారావు,ఎంపీఓ వెంకటేశ్వర్లు , ఆర్ఐ గోపి , హౌసింగ్ ఏఈ సంతోష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం

### - మహిళలను సన్మానించిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 08:**



అంతర్జాతీయ మహిళా దినోత్స వంను మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, గుట్ట మల్లారం సర్పంచ్ కారం పూజిత, కూనవరం సర్పంచ్ ఎనిక శ్వేత , బోటి గూడెం ఉప సర్పంచ్ ధనలక్షి ్మ, వార్డు సభ్యులు కొలపిన్నీ మానస , కృష్ణవేణి , చీమల వరాలు, బుగ్గ సర్పంచ్ మాధవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలమూరి రాజు, జీవి , అబ్దుల్లా, వరలక్షి ్మ, కోర్లకుంట అప్పారావు, మహిళలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా సామూహిక ధ్యానం త్రి మాతలకు సన్మానం

**పాల్వంచ టౌన్ ,మార్చి 08(ప్రభాతవార్త):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో అంతర్జాతీయ మహిళా దినోత్స వం,ఆధ్యాత్మిక ఆదివారం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కేటీపీఎస్ ఏ కాలనీలోని కామధేను శంబాల పిరమిడ్స్ యోగా హాల్‌లో పాల్వంచ పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా మహిళలు సామూహిక ధ్యానం నిర్వహించి ఆధ్యాత్మిక వాతావరణంలో మహిళా దినోత్స వాన్ని జరుపుకున్నారు. కార్యక్రమంలో భాగంగా నృత్య ప్రదర్శనలు కూడా నిర్వహించారు.అలాగే హిందూ, ముస్లిం,క్రిస్టియన్ మతాలకు చెందిన త్రి మాతలను ఘనంగా సన్మానించారు.సుమారు 80 మంది మహిళామణులు పాల్గొని మహిళల ఐక్యత, ఆధ్యాత్మికతను ప్రతిబింబించేలా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఈ సందర్భంగా నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమం ఉత్సా హభరితంగా కొనసాగింది.

## సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్న మహిళల శక్తి

**కారేపల్లి మార్చి 8 ప్రభాతవార్త**

కుటుంబానికి ఆధారం, సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్న మహిళల శక్తి, సహనం, ప్రేమ, త్యాగం అపూర్వమైనవని భాగ్యనగర్ తండా గ్రామ సర్పంచ్ బానోత్ హీరాలాల్ అన్నారు.సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామ పంచాయితీ కార్యాలయం లో 109 వ అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్ ఆధ్వర్యంలో



పంచాయతీ కార్యాలయం నందు కేక్ కట్ చేసి నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, సమాజాభివృద్ధికి మహిళా సాధికారత ప్రమాణమని.. ఆడబిడ్డల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని గుర్తుచేశారు.ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు ఇవ్వడం నుంచి ప్రారంభమైన మహిళా సాధికారిత ప్రస్థానం.. నేడు మహిళలను పారిశ్రామిక వేత్తలుగా చేసే విధంగా కొనసాగుతోందని చెప్పారు. , స్త్రీ శక్తి ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, నేడు ఎంతో ప్రయోజనకరంగా మారిందన్నారు ప్రజాప్రభుత్వం లో మహిళలను కోటీశ్వరులను చేసే సదుద్దేశం తో పనిచేస్తుందని, మహిళా అభివృద్ధి ద్యేయం గా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో వార్డ్ సభ్యులు సుమ పద్మ, జ్యోతి, గాంధీ, నాగేశ్వరావు, పంచాయితీ కార్యదర్శి పి అనిల్ కుమార్, అంగన్వాడీ టీచర్లు,ఎ ఎన్ ఎం లు, ఆశాలు, గ్రామస్తులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల ప్రజలకు అందుబాటులో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు బిఆర్ఎస్ నాయకులు హనుమకొండ రమేష్

**కారేపల్లి,మార్చి08: ప్రభాతవార్త**

పర్యావరణ పరిరక్షణతో పాటు పాటు వాతావరణ కాలుష్యాన్ని నివారించే క్రమంలో మండల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు సైకిళ్లను మండల కేంద్రమైన కారేపల్లి లో ఏర్పాటు చేయనున్నట్లు బి ఆర్ఎస్ నేత నిర్వాహకులు హనుమకొండ రమేష్



అన్నారు.సింగరేణి మండల ప్రజలకు అమీటి ఇండియా సంస్థ ఫ్రాంచైజీ ద్వారా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు, సైకిళ్లను త్వరలో బస్ స్టాండ్ సెంటర్ హన్మకొండ కాంప్లెక్స్,డిసిసిబి బ్యాంక్ పై అంతస్తులో అమిటీ ఇండియా సంస్థ ద్వారా ఆయుష్ హెల్త్ అండ్ వెల్ నెస్ ఉత్పత్తులు,మనిషి ఆరోగ్యానికి సంబంధించిన మ్యాగ్నెటిక్ సంబంధిత వస్తువులు లభ్యమవుతాయని తెలిపారు. ఉత్పత్తులను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మార్కెటింగ్ టీమ్ పని చేస్తుందని అన్నారు.అమిటీ ఇండియా ద్వారా డైరెక్ట్ సెల్లింగ్ విధానంలో వెల్నెస్ వస్తువులు బయో మాగ్నెటిక్ థెరపీ మ్యాట్రస్‌లతో పాటు జీవనశైలి ఉత్పత్తులు,వైవిధ్యభరితమైన ఉత్పత్తులను అందించడం జరుగుతుందని తెలిపారు.ఆయుర్వేదం సంబంధిత రోగనిరోధక శక్తికి మద్దతుగా నిలిచే సహజ ఆయుర్వేద మందులు, అధికనాణ్యత గల వస్తువులను కొనుగోలు చేసుకోవచ్చని తెలిపారు.సంస్థ మార్కెటింగ్ ప్రతినిధులు శేఖర్,తదితరులు పాల్గొన్నారు

## వంట గ్యాస్ ధరల పెరుగుదల పేద ప్రజలకు భారం

### సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి

**వైరా టౌన్ మార్చి 8 (ప్రభాతవార్త)**

వంట గ్యాస్ ధరల పెరుగుదల పేద, మధ్యతరగతి ప్రజలకు భారం అని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన వంటగ్యాస్ ధరలు తగ్గించాలని ఆదివారం సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రింగ్ రోడ్డు సెంటర్లో నిరసన



కార్యక్రమం చేయడం జరిగింది. అనంతరం పార్టీ వైరా పట్టణ కన్వీనర్ సుంకర సుధాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ ధరలు ఒకేసారి గ్యాస్ మొద్దుకు 65 రూపాయలు, కమర్షియల్ మొద్దుకు 115 రూపాయల చొప్పున పెంచడం వలన పేద మధ్యతరగతి ప్రజలకు భారం అవుతుందని అన్నారు. ప్రజలపై భారం పడకుండా పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యురాలు మెరుగు రమణ, డివిజన్ నాయకులు తోట నాగేశ్వరావు, పట్టణ నాయకులు బొంతు సమత, కొంగర సుధాకర్, హరి వెంకటేశ్వరావు, కామినేని రవి, తోట కృష్ణవేణి, మల్లెంపాటి రామారావు, గండగలపాడు మున్సిపాలిటీ కౌన్సిలర్ కిన్నెర కృష్ణ, యనమద్ది రామకృష్ణ, కంసాని మల్లికాంబ, భూక్యా విజయ, అమరనేని కృష్ణ, ఇమ్మడి సుధీర్, చావా కళావతి బందెల అమృతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ అభివృద్ధికి సహకరించాలి...

### - కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### - సింగరేణి సిఎండీని కలిసిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం, మార్చి 8 ప్రభాతవార్త:**

సింగరేణి లో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కొత్తగూడెం శాసనసభ్యులు,సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) గౌరవ అద్యక్షులు కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం కొత్తగూడెం లో జరిగిన సి అండ్ ఎండీ పర్యటనలో భాగంగా సింగరేణి ప్రధాన కార్యాలయంలో వారిని కలిసి కోరారు. ముఖ్యంగా కొత్త కోల్ బ్లాకుల సాధనకు, కార్మికుడికి స్వంత ఇంటి పథకాన్ని అమలుచేసి,ప్రతి కార్మికుడికి 30లక్షల వడ్డీలేని రుణం ఇవ్వాలని కోరారు,అదేవిధంగా పెర్క్స్ పై ఇన్ కం టాక్స్ యాజమాన్యమే చెల్లించాలి,మరియు అనారోగ్యం వల్ల కార్మికులు చాలా మంది మెడికల్ బోర్డు కు దరఖాస్తు చేసుకొని సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు మెడికల్ బోర్డుకు పిలువ కుండా కాలయాపన చేస్తూ కార్మికుల ను యాజమాన్యం ఇబ్బందులకు గురిచేస్తుంది అని,కాబట్టి ఏ.సి.బి విచారణతో సంబంధం లేకుండా పాత పద్ధతిలో మెడికల్ బోర్డు నిర్వహించాలని, మారుపేర్లు ఉన్న ఉద్యోగుల డిపెండెంట్ల సమస్యలను పరిష్కరించాలని, కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, రిటైర్డ్ కార్మికుల పెన్షన్ పెంచాలని కోరారు,అదేవిధంగా నూతనంగా ఏర్పడ్డ కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మౌలిక వసతులకు,చుట్టుపక్కల గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి కొత్తగూడెం అభివృద్ధికి సహకరించాలని కోరారు,ఈ కార్యక్రమం జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా, ఎఐటియుసి కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

